Reg. No. 1118.

విడిపత్రిక అణ్ణన్న.

# ఆంధ్రపత్రిక

300 110

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. MONDAY, 22-5-1944 No 44

చందా వివరాలు

ఆదివారం వారపత్రిక

| | | | |
|---|---|---|---|
| సంవత్సర చందా | రు 9-12-0— | అర్ధసంవత్సరం చందా | రు 5-0-0 |
| దినపత్రిక, ఆదివారంసంచికతో కలిసి— | | ఆదివారం సంచిక గాక— | |
| సంవత్సరానికి | రు 36-0-0 | సంవత్సరానికి | రు 28-0-0 |
| అర్ధసంవత్సరం | 18-8-0 | ఆరుమాసాలకు | 14-8-0 |
| నెలకు | 3-4-0 | నెలకు | 2-8-0 |

# మరికొంత తెలుగుదేశాన్ని ఒరిస్సాలో కలుపుతారా?

## పర్లాకిమిడివారి ప్రయత్నం

### టెక్కలి జమీందారులతో ఒరిస్సా మంత్రుల సంప్రతింపులు

(మా ప్రత్యేక విలేఖరి)

చికాకోల్, మే 21:—ఒరిస్సా దక్షిణపు సరిహద్దు ప్రాంతంలో ఒకమార్పు చేయవలెనని ఒరిస్సా మంత్రిమండలి యోచన చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఆమార్పు జరిగితే ఉత్తరవిశాఖజిల్లాలోని తెలుగు ప్రాంతం అవస్థపడుతుంది. పర్లాకిమిడి ఎస్టేటులో కొంతభాగం ఒరిస్సాలో, కొంత మద్రాస్‌లోవున్నవి. ఈ విధంగావుంటే కోర్టువ్యవహారాలు ఇత్యాదులకు ఎస్టేటువారికి చాల బాధ కలుగుతున్నదట. 1936 లో ప్రత్యేక ఒరిస్సారాష్ట్ర నిర్మాణానికి పర్లాకిమిడి మహారాజా మూలవిరాట్. ఇప్పుడీయన ఒరిస్సా ప్రధానమంత్రి.

మాన్‌ఖండు ప్రాజెక్టు నిర్మాణం కోసమై మద్రాస్ ప్రభుత్వం ఉద్యమిస్తున్నందువల్ల, ఒరిస్సా ప్రభుత్వానికి ఇప్పుడు సరిహద్దు మార్పుకు అవకాశం దొరికింది. జయపూర్, విశాఖ ఏజన్సీ ప్రాంతాలు మంచి సంపత్తి గలవి. వాటిని అభివృద్ధి చేయడానికి ధనం విస్తారంగావుండే ప్రభుత్వానికే సాధ్యమవుతుంది. ఒరిస్సా ప్రభుత్వం కేంద్రంనుంచిసాలీనా 30 లక్షల రూపాయల సహాయాన్ని పొంది వ్యవహారం నడిపిస్తున్నది. ఈ ఏజన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేసేశక్తి ఒరిస్సాకులేదు. అందుచేత ఈ ప్రాంతాలను మద్రాస్ రాజధానికి మార్చివేసి క్రింద ఇచ్చివేయవచ్చునని ఒరిస్సా ఆలోచన. ఈ ఆలోచనకు ఒక స్వరూపం సంపూర్ణంగా వచ్చిందీ లేనిదీ ఇప్పుడపుడే చెప్పడానికి వీలులేదు. అధికార్ల రికార్డులలోకి ఈ సంగతి ఎక్కిందీ లేనిదీ తెలియదు కాని ఒక మాటమాత్రం రూఢి. ఒరిస్సాలోని అధికార అనధికార వర్గీయులు పెద్దలసేకులు ఇందు విషయమై టర్పుంగా పరస్పరం సంప్రదింపులు సాగిస్తూవున్నారు.

ఇటీవల ఒరిస్సామంత్రి గోదావరీస్ మిశ్ర గంజాం మండలంలో పర్యటనం చేసినప్పుడు, ఆయన సరిహద్దు దాటివచ్చి, టెక్కలితాలూకాలోని జమీందార్లను ఈవిషయమైపలకరించినట్లు తెలుస్తున్నది. ఈజమీందార్లు జన్మతః ఒరిస్సులు. అయితే వీరి రయితులందరు తెలుగువారు. యీ రయితుల వ్యావహారికం సర్వం తెలుగువారితోనే అందువల్ల ఒరిస్సాలో చేరడానికి ఈజమీందార్లు అంగీకరించినప్పటికీ, రైతులైన తెలుగువారికి ఈ మార్పు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. తెలుగుప్రాంతంలో దీనిపై చాలా ఆందోళన జరుగుతుంది. మొదట ఒరిస్సాను మదరాసునుండి వేరుజేసినప్పుడు, ప్రస్తుత చర్చనీయాంశమైన తెలుగుప్రాంతాన్ని న్యాయంగానే మదరాసులో వదలివేయడం జరిగింది.

జూహులో గాంధీజీ: ప్రతిరోజూ సాయంత్రం గాంధిజీ ప్రార్థనలు చేస్తూవుంటే దర్శనం చేసుకోడానికి వేలాదిప్రజలు పరిసరముల నుండి చేరుతూవున్నారు. ప్రార్థనానంతరం గాంధిజీ ప్రజాసమూహానికి నమస్కరించుచున్నారు.

## గాంధీలేఖలు ప్రకటింప ప్రభుత్వ సంకల్పం

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, మే 21:— జిన్నాకు జైలునుండి గాంధీజీ వ్రాసిన లేఖ ప్రకటితమైన తర్వాత, నిర్బంధంలో వుండగా మహాత్మాగాంధి తమకు వ్రాసిన లేఖలన్నిటినీ ప్రచురణకు ఇద్దామా అని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని విదికిడి.

## సర్ సప్రూ అంతటి అవివేకి కాదు

### ప్రకటనవిషయమై ప్యారీలాల్ సమాధానం

బొంబాయి, మే 20:

"గాంధిజీ పూర్తిగా ఆరోగ్యాన్ని పొందడానికి పూర్వమే ఇట్టిప్రకటనను పంపించడానికి సర్ సప్రూగారు యుక్తాయుక్త విచక్షణలేని వారుకాదు," అని ప్యారీలాల్ యు నైటెడ్ ప్రెస్‌విలేఖరి వేసిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. మహాత్ముడు వివిధ రాజకీయ పక్షాలను కూడదీసి, ప్రతిష్టంభనను తొలగించడానికి ప్రయత్నించాలని సర్ సప్రూగారు గాంధిజీని కోరారా అని వేసిన ప్రశ్నకు ప్యారీలాల్ ఇలా బదులు చెప్పాడు.

## గాంధి–సప్రూ సమావేశం

న్యూఢిల్లీ, మే 21:

గాంధిజీ ఆరోగ్యం పొందినతర్వాత, సర్ తేజబహదూర్ సప్రూగారు ముందు ఆయనకు లేఖవ్రాసి, ఆతర్వాత స్వయంగా జెల్లి కలుసుకుని దేశంలోని రాజకీయ పరిస్థితినిగురించి చర్చిస్తారని తెలుస్తున్నది.

(యు. ప్రె.)

## కాంగ్రెసు వాలంటీర్ల శిక్షతగ్గింపు

న్యూఢిల్లీ, మే 20:

ఢిల్లీ జిల్లా, సెషన్సుజడ్జి 17 గురు కాంగ్రెసు వాలంటీర్ల అపీలును నిరాకరించెను. కాని వారికి విధింపబడిన ఒక సం॥రము కఠిన శిక్షను 6 నెలలకు తగ్గించెను. ఇంపీరియల్ సెక్రటేరియటు యెదుట ప్రదర్శనము గావించి నందులకు ముద్దాయిలు గత జనవరి 26 వ తేదీన అరెస్టు చేయబడియుండిరి. అ. ప్రె.

## మైహాలోవిచ్ మరణించలేదు

లండను, మే 20:

జనరల్ మైహాలోవిచ్ మరణించాడన్న వార్త ధృవపడలేదు. ఈయన యుగోస్లావియాలో మార్షల్ టిటోకు ప్రత్యర్థి.

## గాంధిజీకి చియాంగ్ లేఖ

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, మే 21:

గాంధిజీ రేఖపు ప్రత్యుత్తరంగా చియాంగ్-కై-షేక్ ఉత్తరమాన్ని ఆరంభించవద్దని కోరుతూ ఉత్తరం వ్రాసినట్లు తెలుస్తున్నది. ఆగస్టులో మహాత్మాగాంధి నిర్బంధానికి కొంచెం ముందుగా ఈ ఉత్తరం వచ్చింది. ఉత్తరాన్ని గాంధిజీకి అందజేయడమైనది. జపాన్‌తో డీకొని, చైనాకోసలిసి పోరాడి, దానిని ఓడించడానికి ఇండియా సిద్ధం కావలసిందనీ, ఆగస్టు ఉద్యమాన్ని ఆరంభించవద్దనీ ఆ ఉత్తరంలో చియాంగ్ గాంధిజీకి విజ్ఞప్తిచేశారు. గాంధిజీ లేఖలో అయన తలపెట్టిన ఉద్యమం చైనాకు విరుద్ధం కాదని సవివరంగా వివరించబడినది.

## కస్తూరిబాయ్ స్మారకనిధికి 50 వేలు

కాన్పూరు, మే 20:

కాన్పూరు న్యూ విక్టోరియా మిల్లులు రాంపూరు రాజా టెక్స్‌టైలు డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీల తాలూకు ఏజంట్లు, కర్తలు, కార్యాలయ శిబ్బంది సభ గావించి, ఆ సభలో కస్తూరిబాయి స్మారక నిధికి 50 వేల రూపాయలు వసూలయ్యెను.

## సరోజినీదేవిపై నిషేధాజ్ఞ

### ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు

బొంబాయి, మే 20:

పత్రికలలో ప్రకటనలు చేయకూడదనీ, బహిరంగ సమావేశాలలో ఉపన్యసించకూడదనీ ఇండియా ప్రభుత్వంవారు ఇదివరలో జారీచేసిన ఉత్తర్వు విషయమై శ్రీమతి సరోజినీదేవికీ, ప్రభుత్వానికీ మధ్య కొన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినవని యునైటెడ్ ప్రెస్‌కు తెలుస్తున్నది.

రాజకీయాలతో సంబంధం లేని విషయాలకు చెందినంతవరకు, ఈ నిషేధాజ్ఞను సడలించడానికి తాము ఇష్టపడుతున్నట్లు ప్రభుత్వంవారు సరోజినీ దేవికి తెలియజేశారట. నిషేధాజ్ఞను పూర్తిగా తొలగించడానికి ఇష్టపడలేదు.

## గాంధిమహాత్ముని ఆరోగ్యము

### డాక్టరుల ప్రకటన

బొంబాయి, మే 21:

డాక్టరు గిల్డరు, సుశీలనాయరు గార్లు గాంధిమహాత్ముని ఆరోగ్యముగూర్చి నేడు ఈక్రింది ప్రకటన గావించిరి:—

నిన్నరాత్రి గాంధిగారికి బాగుగ నిద్ర పట్టినది. వీరు ఆరోగ్యవంతులుగను ఉత్సాహముగను నున్నారు.

## భారత ప్రతిష్టంభనను పరిష్కరించాలి

### ఎమెరీ మంత్రికి కార్మికసభ్యుల లేఖ

(ప్రత్యేకవిలేఖరి)

లండను, మే 20:

"గాంధి, పండిట్ నెహ్రూ, జిన్నా, తదితరనాయకులు ఒకరితో ఒకరు స్వేచ్ఛగా చర్చలు సాగించడానికీ, వారిలో వారు ఒక ఒడంబడిక కుదుర్చుకోడానికి అనుమతి ఇచ్చినట్లయితే, జాతీయప్రభుత్వ స్థాపనకు మార్గం తప్పక ఏర్పడుతుంది" అని బ్రిటిషు పార్లమెంటులోని కార్మిక సభ్యులు కొందరు ఇండియామంత్రి ఎమెరీగారికి ఒక లేఖద్వారా తెలియజేశారు. ఈ లేఖను బ్రిటిషు కార్మిక సభ్యులు ప్రత్యేకించి ఇండియన్ యునైటెడ్ ప్రెస్‌కు అందజేశారు.

రాజకీయ ఖైదీలనందరినీ విడుదలచేయవలసిందనీ, భారతదేశంలో వాస్తవమైన జాతీయ ప్రభుత్వానికి దారితీయవలసిందనీ కూడా ఈ లేఖలో కార్మికసభ్యులు సూచించారు.

ఈ లేఖలోని ఇతర విషయాలు ఇవి: "రాజకీయ ప్రతిష్టంభనకు అంతేనేది కనిపించని కారణంచేత భారతప్రజలు విసుగుచెందుతున్నారనే నిస్సందేహంగా చెప్పవచ్చు. రాజకీయ ప్రతిష్టంభనను అంతంచేయడం అవసరమని అందరూ కోరడమే ఇందుకు నిదర్శనం. రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారానికి 'ఇక్కడ మనంకూడా శాయశక్తులా పనిచేసి, యుద్ధంలో భారతీయుల సహకారాన్ని సైతం పొందడం అవసరమని మీకు ఇందు మూలంగా తెలియజేస్తున్నాము. ఈ యుద్ధం మనదేనని ఇక్కడ మనమందరం ఎలా అనుకుంటున్నామో, భారతీయులు కూడా ఈ యుద్ధం తమదేనని అనుకునేటట్లు భారత ప్రజాప్రతినిధులు మాత్రమే చేయగలరని మా నమ్మకం. భారత ప్రజాబాహుళ్యములో అధికభాగం తరఫున కాంగ్రెసు వారు మాత్రమే ప్రాతినిధ్యం వహించగలరనే విషయాన్ని మీరు కూడా అంగీకరిస్తారని మేము విశ్వసిస్తున్నాము. అందుచేత, కాంగ్రెసువారిని మన పక్షానికి తిప్పుకోవాలి. గాంధిజీ విడుదలతో ఇతర రాజకీయఖైదీల విడుదల కూడా ప్రారంభం కావాలని ఆశిస్తున్నాము. రాష్ట్రీ

(4-వ పేజీ చూడుడు)

## రహస్యసేనల సిద్ధపరచాలి

### ఆక్రమిత దేశాల ప్రజలకు మిత్రసర్వసేనాని హెచ్చరిక

లండను, మే 20:

యూరోపుమీద మిత్రదండయాత్రలో సహాయపడుటకుగాను ఆక్రమిత దేశాల ప్రజలు రహస్యసేనలను ఆయత్తపరచి సర్వసిద్ధంగా నుంచాలని కోరుతూ మిత్ర సర్వసేనాని జనరలు ఈసెన్ హోవర్ గారు యీదినం ఒక బ్రాడ్‌కాస్టు విన్నపంగావించారు. జర్మనులను ఓడించుటకై మిత్రదేశాలు చేస్తున్న ప్రయత్నంలో ఆక్రమిత దేశాలవారుకూడా తోడ్పడెదరని మిత్ర సర్వసేనాని ఆశించెను. జర్మనుల సైనిక సమాచారములను రహస్యంగా తెలుసుకొని సాధ్యమైనంతవరకు వాటిని మిత్రసేనలకు దెలిపి విధ్వంసక చర్యలు సాగిస్తూ ఉండాలని వారిని మిత్రసేనాని కోరెను.

(రాయిటరు)

## ఫ్రెంచిస్థావరాలపై దాడులు

లండను, మే 20:

అమెరికా విమానాలు యీవారం పగటివేళ ఫ్రాన్సులోని జర్మను విమానాశ్రయాలను రయిల్వేలక్ష్యాలను బాంబుచేసెను. అటార్లె, విలాకౌబ్లే, ఛాంపెయినుపట్టణాల మీద మిత్రవిమానాలు భీకరముగా దెబ్బతీసెను. అమెరికా విమానాలు ప్యారిస్ ప్రాంతంమీదికికూడా దాడి చేయలేదు.

అనేకవందల బ్రిటిషు బాంబర్లు యీవారం ఫ్రాన్సుమీదికి దాడిచేయలి కోస్తాలోని రైల్వే లక్ష్యాలను సైనిక లక్ష్యాలను బాంబుచేసెను. ఒక వారం రోజులుగా జరుగుతున్న దాడులు బర్లిను బ్రుస్సు విశలపై తిరిగి యీవారం సాగెను. ఉపాంట్ దీవిలోని రోసెన్ అను స్థలమును 30 బ్రిటిషు విమానాలు దాడిగావించినట్లు జర్మను వార్తాసంఘం ప్రకటించెను.

బ్రిటిషు విమానాలు నిన్నరాత్రి బొలోను ఆర్లియన్సు, లెమాన్సులోర్సు అను స్థలములలోని సైనికలక్ష్యాలను దెబ్బతీసి శత్రు జలనౌకలలో మందుగుండులను పడవేసినవి. 7 మిత్రవిమానాలు తిరిగి రాలేదు.

## "భారతదేశస్థితి వేవెల్‌కు బోధపడ్డది"

### బ్రిటిష్ పత్రికలో ఎడ్వర్డు థాంప్సన్ లేఖ

లండన్, మే 19:

"న్యూ స్టేట్స్‌మన్ అండ్ నేషను"పత్రికకు ఎడ్వర్డు థాంప్సను ఒక లేఖవ్రాశాడు ఆ లేఖలోని సారాంశం ఇది: "భారతదేశ దారిద్ర్య పరిస్థితిని వేవెల్ ప్రభువు బాగా అవగాహన చేసుకున్నాడు. బ్రహ్మాండమైన మార్పులను ప్రవేశపెడితేనే గాని లాభం లేదని కూడా తెలుసుకుని వుండాలి. జాతీయనాయకుల ద్వారానే ఇట్టిమార్పులు ప్రవేశపెట్టడానికి సాధ్యపడుతుంది. మనదేశప్రభుత్వానికి మిలిటరీ చాకచక్యమే వున్నట్లయితే, భారతదేశంలో వాస్తవమైన జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించే విషయంలో వేవెల్ ప్రభువుకు అవసరమైన ప్రోత్సాహాన్ని చేకూర్చవలసి వున్నది. జాతీయ ప్రభుత్వం దేశీయ ఆర్థికపరిస్థితిని చక్కబరచడానికీ, యుద్ధనిర్వహణకు ఇక్కడి మాదికి ప్రత్యేకయుద్ధమంత్రివర్గాన్ని ఏర్పాటుచేయడం మంచిది."

## హిట్లరులైను విచ్ఛిన్నమం

### పెక్కు కేంద్రములు మిత్రసేనల వశమైనవి

లండను మే 20: హిట్లరు రక్షణశ్రేణిలో దక్షిణభాగం విచ్ఛిన్నమైనదనియు, అమెరికాసేనలు నేటినగరాన్ని, పోలాండు సైనికులు పీడిమాంటినగరాన్ని, ఫ్రాన్సుసైనికులు ఇట్రినగరానికి 6 మైళ్లు ఉత్తరంగవున్న మాంట్రోనికొండను, బ్రిటిషు సేనలు ఆక్విన్‌కు నూర్పుగ కొన్ని ముఖ్యప్రదేశాలను స్వాధీనపరచుకొనినట్లు నేటిదినం మిత్రమండలి కేంద్రమునుండి వెలువడిన అధికారప్రకటన తెలుపుచున్నది.

అయిదవసేన యందలి ఫ్రాన్సుసైనికులు ఇట్రి నగరానికి ఉత్తరంగవున్న కొన్ని కొండలను కాంపాడిమిలియను నగరాన్ని స్వాధీనపరచుకొనిరి. రోమునకు బాపు రోడులో ఇట్రి పికో నగర లమర్య ఈ సేన లున్నవి.

బ్రిటిషుసేనలు కాసినోనగరం ఆక్రమించుకొనిన పిమ్మట త్వరితగతిని పురోగమనంసాగిస్తు హిట్లరు రక్షణశ్రేణికి వయ్యిగజముల సమీపమునకు వచ్చిచేరినవి. ఇచ్చటనుండి హిట్లరు రక్షణశ్రేణిపై అగ్నివర్షము కురిపింపబడుచున్నది.

కాసినో మొనాస్టరినుండి వాయవ్యంగ పోలాండుసేనలు పురోగమనం సాగిస్తు 2½ మైళ్లదూరములోనున్న సాంటలూసియను స్వాధీన పరచుకొనినవి. శనివారంరాత్రి పోలాండుసేనలు హిట్లరు రక్షణశ్రేణిలో ముఖ్య కేంద్రమగు పీడిమాంటిని స్వాధీన పరచుకొనిరని వార్తవచ్చినది.

అమెరికాసేనలు ఫార్మియాను ఆక్రమించుకొని అప్పెయిను మార్గంమీదుగ ముందుకు నడచుచు నేటినగరాన్ని స్వాధీన పరచుకొనినవి. నేట సముద్రతీరమును అమెరికాసేన లుపయోగించు చున్నవి. ఇట్రి ఫార్మియారోడు పశ్చిమమునవున్న ప్రదేశమంతయు అమెరికాసేనల స్వాధీనమైనది.

### హిట్లరులైను నిరుపయోగమైనది

హిట్లరు రక్షణశ్రేణుల దక్షిణభాగం విచ్ఛిన్నమైనది. ఇతరభాగాలుకూడ త్వరలోనే మిత్రసేనల వశమగునని తోచుచున్నది. ఈవిధంగ దుర్భేద్యమని పరిగణింపబడిన హిట్లరు రక్షణశ్రేణి మిత్రసేనల పురోగమనాన్ని నిరోధింప జాలకపోయెను. 24 గంటల కాలములోనే ఈ రక్షణశ్రేణి నిరుపయోగమైపోయెనని కెస్సర్లింగు గారు గ్రహింపగలిగిరి. హిట్లరులైనుపై దండయాత్ర మే 24 వ తేదీన జరుగునని జర్మనులు తెలియుండిరి. 24 వ తేదీన ప్రారంభముకాగల ఈ దండయాత్ర నెదుర్కొన సైనికులందరు సిద్ధముగ నుండవలెనని హెచ్చరిస్తు జర్మనీ సైనిక కేంద్రమునుండి సైనికుల కందరికి జారీచేయబడిన హెచ్చరిక ప్రతులు ఖైదీలుగ పట్టుబడిన జర్మని సేనలవద్ద దొరికినవి. పునర్నిర్మాణ మొనర్చుకొనుటకు శత్రువుకు యెట్టి వ్యవధి ఇవ్వక మిత్రసేనలు త్వరితగతిని పురోగమనంసాగించుటవల్ల హిట్లరు రక్షణశ్రేణి నిరుపయోగమై పోయినది. ఆ కారణమువల్ల పికోనుండి టిరాసినావరకు జర్మనులు ఏర్పరచుకొనిన నూతనరక్షణశ్రేణికి జర్మన్ సైనికులు చేర్చబడుచున్నారు. ఈ క్రొత్తశ్రేణికి 'హిట్లరులైను' అని నామకరణం చేయబడినది.

### ఆంజియో

ఆంజియోకు 35 మైళ్లదూరంలో అమెరికా సేన లున్నవనియు శత్రువుల ప్రతిఘటన అల్పముగ నున్నదనియు వార్త వచ్చినది.

### కియెషాన్ చైనాసేనల వశం

వాషింగటను, మే 20:

చైనాసేనలు పీపింగ్-హాంకో రైలు మార్గంపైన వున్న కియెషాన్ అనే పట్టణాన్ని పట్టుకున్నటు చుంకింగ్ రేడియో అధికార ప్రకటనద్వారా తెలుపుతున్నది.

## వాడ్కేదీవి పూర్తిగా మిత్రవశమైంది

## సౌరబయాపై విమానదాడులు

### విమానవాహక నావలలోని విమానాల చర్య

న్యూయార్కు, మే 20:

విమానవాహకనావలలోనుండి సుమారు 100 విమానాలు సౌరబయాపై దాడిగావించెను. ఈ సమయములో జపానునావలేవియును నిరోధించలేదు. జపానువారు ఆ రాత్రివేళ విమానఘ్న శతఘ్నులను ప్రేల్చి కొద్దిగా ప్రతిఘటన నొసగిరి. ఈ ముఖ్యమైన నౌకాస్థానవరం జపానువారి స్వాధీనమైన తరువాత ఆ పట్టణంమీద యిప్పటికి 7 మారులు దాడులు జరిగినవి. ఈ నౌకాస్థావరం డార్విన్‌కే వుత్తరమున 1325 మైళ్ల దూరమునను సింగపూరుకు ఆగ్నేయమున 900 మైళ్ల దూరమునను కలదు

బుధవారం నాడు జావా తూర్పుమొనలో నుండే సౌరబయా మీద మిత్రవిమానాలు జరిపిన రెండుదాడులలో అక్కడి 10 నావలు, నూనెను పుట్రపరచే కర్మాగారములు, డాకులు, విమానాశ్రయాలకు బాంబు దెబ్బలు తగిలెను. ఒక దాడి ఉదయమున, రెండోదాడి రాత్రిపూట జరిగెను. మూడు విమానాలు మాత్రమే నష్టమైనవి. ఈ విమానవాహకనావలు హిందూమహాసముద్రం వైపునుండి వచ్చాయని టోకియో తెలిపినట్లు రాయిటరు తెలుపుచున్నాడు.

### పరముషిరోపై బాంబులు

అమెరికను విమానాలు కురైల్సుదీవులలోని పరముషిరో దీవిని గురువారం రాత్రి బాంబుచేసి పెద్ద మంటలు లేపెను. అక్కడికి తూర్పుగా ఒక జపానుపహరాశావస్థ అమెరికా విమానాలు పగటివేళనే దెబ్బతీసి దానిని చెడగొట్టెను. ఆ శత్రు నావ బహుశా మునిగియుండ వచ్చును. మార్షల్సు దీవులలో విమానస్థావరాలు, మందుకొట్లు, విద్యుత్ కేంద్రాలు బాంబు చేయబడెను. రాయిటరు.

డచ్చి న్యూగినీ వద్దయుండే వాడ్కేదీవి పూర్తిగా మిత్రసేనల వశమైందని అక్కడి శత్రు నిరోధం సంపూర్ణంగా జయించబడెననియు నైరుతి పసిఫికు ప్రకటన తెలుపుచున్నది.

న్యూగినీలో టోకీనదికి పశ్చిమాన మాఫిను అఖాతపు ప్రాంతంలో అమెరికను గస్తీదళాలతో శత్రుగస్తీదళాల సంఘర్షణలు చురుకుగా జరిగాయి.

రాయిటరు.

## జర్మనులకుబల్గేరియా సహాయం

మాస్కో, మే 20:

బల్గేరియా ప్రభుత్వంవారి చర్యలను తీవ్రముగ విమర్శించుచు 'వార్ అండ్ వర్కింగుక్లాస్' పత్రిక ఇట్లువ్రాయుచున్నది: బల్గేరియా ప్రభుత్వము భవిష్యత్తునందు ఇబ్బంది కలుగకుండుటకై రష్యాతో రాజకీయ సంబంధముల నుంచుకొనియున్నది. కాని అని విధముల జర్మనికి యుద్ధకార్యములందు సహాయపడు చుండుటచే బల్గేరియాలోని రష్యాప్రతినిధులు తమ విధ్వంసకర్మములను నిర్వర్తింపజాలని స్థితియందున్నారు. క్రైమియానుండి జర్మనుసేనలు తిరిగివచ్చినపిమ్మట బల్గేరియాలోని నల్లసముద్రం రేవులు జర్మనీ నావికా కేంద్రములైనవి. ఈవిధంగ జర్మనికి సహాయపడవలె మాకుకోరికగల రష్యా ప్రభుత్వం త్వరలోనే తనచర్య తీసికొనునని ఈ పత్రిక హెచ్చరిక తెలుపుచున్నది.

## కర్నూలుకు ధాన్యం సప్లయి

కర్నూలు, మే 20:

కోటా సంస్థానమునుండి దిగుమతి కానున్న 5000 టన్నుల చోళ్లు, మధ్య పరగణాలనుండి దిగుమతి కానున్న 2500 టన్నుల జొన్నలు పూర్తిగా కర్నూలు జిల్లాలో పంచుటకై విని యోగించు మద్రాసు ప్రభుత్వమువారు తీర్మానించినట్లు స్థానికాధికారులకు తెలుపబడినది. అన్ని తాలూకాలలోను ఈ ధాన్యాన్ని పంచిపెట్టు నిమిత్తం అధికారులు ఏర్పాటులు గావించుచున్నారు.

## కమ్యూనిస్టు పార్టీ రద్దు

### 25 ఏళ్ల అమెరికన్ సంస్థ

న్యూయార్కు, మే 20:

గడచిన 25 సంవత్సరముల నుండి బహిరంగపక్షంగ పని చేయుచున్న అమెరికా సంయుక్త రాష్ట్రముల కమ్యూనిస్టు పార్టీవారు నేటిదినం సమావేశమై ఈ పార్టీని రద్దుచేయుటకు ఏకగ్రీవంగా తీర్మానించిరి. ఈ పార్టీ ఉద్దేశములు సూర్చి ప్రచారంచేయు కొత్త సంస్థ స్థాపింప తీర్మానించబడెను.

హెూమ్యోపతిక్
గ్లాబ్యూల్సు
భారత్‌హెూమ్యోఫార్మశీ
పోస్టు బాక్సు-88. లక్నో

నోటీసులు

## గోదావరి పుష్కరము

యాత్రికుల పన్ను వసూలు హక్కు వేలము పాట నోటీసు

రాజమండ్రి మునిసిపాలిటీ నుండి

ది 25-5-1944 లగాయతు 15-7-1944 వరకు (రెండువిధములు కలుపుకొని) ప్రయాణము చేయువారి వద్దనుండి యీ దిగువ తెలిపిన రేట్ల ప్రకారము యాత్రికుల పన్ను వసూలుచేయు హక్కు ది 22-5-1944 తేదీ మధ్యాహ్నము 3 ఘంటలకు మునిసిపల్ ఆఫీసువద్ద రాజమండ్రి మునిసిపాలిటీ స్పెషలు ఆఫీసరుగారిచే బహిరంగ వేలములో అమ్మబడును.

స్టీము వెస్సెల్సుమీద ప్రయాణముచేయు ప్రతి మనిషివద్ద నుండి .... .... .... నాలుగు అణాలు.

యితర వెస్సెల్సుమీద ప్రయాణముచేయు ప్రతిమనిషివద్ద నుండి .... .... రెండు అణాలు

3 సంవత్సరముల లోపు వయస్సు గల పిల్లల వద్ద నుండి యీ పన్ను వసూలుచేయబడదు. మూడు సంవత్సరముల మొదలు 12 సంవత్సరంలు వరకు వయస్సు గల పిల్లలవద్ద నుండి సగము రేట్లు మాత్రము వసూలుచేయవలెను.

పాటపాటలకు ముందు రు 500/-లు ధరావతు కట్టవలెను. పాట ఖాయపరుపబడిన 48 ఘంటల లోపుగా అంగీకరింపబడిన పాట మొత్తములో నాల్గవ వంతు సొమ్ము చెల్లించవలెను.

పూర్తి వివరములకున్ను, షరతులకున్ను, ఆఫీసు పనిచేయు ఘంటలలో మునిసిపల్ ఆఫీసు నోటీసుబోర్డు చూడవచ్చును.

కె. వేంకటాద్రి,
స్పెషలు ఆఫీసరు, రాజమండ్రి మునిసిపాలిటీ.

## గోదావరిపుష్కరము

జంతువుల, వాహనములమీద టోల్సు వసూలుచేయు హక్కు వేలముపాట

రాజమండ్రి మునిసిపాలిటీలోనికి

ది 25-5-44 నుండి ది 15-7-44 వరకు (రెండుదినములు కలుపుకొని) ప్రవేశించు జంతువులమీదను (మోటారుగాని) వాహనములమీదను దిగువ తెలిపిన రేట్లప్రకారము టోల్సు (సుంకములు) వసూలుచేయుహక్కు 22-5-44 తేదీ మధ్యాంతరం 5-30 గంటలకు రాజమండ్రి మునిసిపల్ ఆఫీసువద్ద రాజమండ్రి మునిసిపాలిటీ స్పెషలు ఆఫీసరుగారిచే బహిరంగ వేలములో అమ్మబడును.

| | |
|---|---|
| 1. ప్రతి బైసికిలు, ట్రైసికిలు | రు 0-1-0 |
| 2. ప్రతిజట్కా, దాగ్‌కార్టు లేక గుర్రములవల్ల లాగబడు యితర రెండు చక్రముల బండి | 0-4-0 |
| 3. ప్రతి రెండు చక్రముల రెండెడ్ల బండి లేక కారియేజి | 0-4-0 |
| 4. ప్రతి రెండు చక్రముల ఒంటెడ్డు బండి లేక కారియేజి | 0-3-0 |
| 5. ప్రతి 4 చక్రముల కారియేజి | 0-8-0 |
| 6. ప్రతిగుర్రము,రంపరగాడిద,గాడిదున్నపోతు, యెద్దు లేక ఆవు | 0-2-0 |
| 7. ప్రతి పంది | 0-1-0 |
| 8. ప్రతి గొర్రె లేక మేక | 0-0-6 |
| 9. ప్రతి యేనుగు | 1-0-0 |
| 10. ప్రతి ఒంటె | 0-8-0 |

ఒక శకటమునకు చెల్లించిన సుంకము దానిని లాగుటకు వుపయోగించు జంతువునకు కూడ వర్తించును. అర్ధరాత్రినుండి అర్ధరాత్రివరకుగల 24 గంటల కాలపరిమితికిని యేజంకుపు లేక శకటమునకు ఒకసారియే టోల్సు వసూలుచేయవలెను.

టోల్సు వసూలుచేయు స్థలమువద్ద టోల్సు కంట్రాక్టరు లేక స్వంతఖర్చుపైని టెంపారరీ టోల్సుచెట్టు నిర్మించవలెను. టోల్సుగేట్సు మునిసిపాలిటీవారే నిర్మించుదురు. పాటదారు అయినందు రు 200/-లు ధరావతు కట్టవలెను. పాట ఖాయపరుపబడిన 48 గంటలలోపుగా అంగీకరింపబడిన పాట మొత్తములో నాల్గవవంతు డబ్బు చెల్లించవలెను.

పూర్తి వివరములకున్ను, షరతులకున్ను, ఆఫీసు పనిచేయు గంటలలో మునిసిపల్ ఆఫీసు నోటీసుబోర్డు చూడవచ్చును.

మునిసిపల్ ఆఫీసు, రాజమండ్రి
కె. వేంకటాద్రి,
స్పెషలు ఆఫీసరు,
రాజమండ్రి మునిసిపాలిటీ.

గొప్పరకం గడియారాలు

[illegible]
H. DAVID & Co,
(A. M.) Post Box No, 11424.
Calcutta.

# "శుష్కప్రియాలు: శూన్యహస్తాలు"

## అధినివేశప్రధానుల ప్రకటనపట్ల లండన్ వర్గాల అభిప్రాయాలు

(ఒక విలేఖరి)

లండన్, మే 19:

అధినివేశరాజ్యాల ప్రధానులు 17 రోజులపాటు సమావేశమై ప్రపంచాన్ని ఉద్ధరించడానికి ఒక ప్రకటన చేశారు. ఈ ప్రకటనలో ప్రధాని చర్చిలు ప్రతిభావిశేషాలు పూర్తిగా కనిపిస్తూనే వున్నవి. ఇట్లాంటి సాధారణ ప్రకటనలలో ఏ ఒక అంశాన్ని గురించి స్పష్టీకరించడానికి వీల్లేని మాటనిజమే గాని, ఇంతమాత్రంచేత ప్రకటనను తక్కువ అనడంలో నింపివేయవలసిన అగత్యం లేదు. ఈ "చరిత్రాత్మకమైన" ప్రకటనలోని అవసరపు పదజాలంలో సుప్రియాలు, సూన్యహస్తాలు తప్ప మరేమీలేదు. ఈ ప్రకటనపై భారతదేశం తరపున సంతకం లేదు; ఇందుకు కారణం భారతదేశం అధినివేశరాజ్యం కాకపోవడమే.

భారతదేశ ప్రతినిధి యునైటెడ్ ప్రెస్ విలేఖరికి ఈ ప్రకటనను గురించి ఇలా తెలియజేశాడు:—

ఈ ప్రకటనలో పొందుపరచిన అభిప్రాయాలను భారతీయులు ఏ విధంగా హర్షింపగలరు? వివిధ రాజ్యాలమధ్య పరస్పర గౌరవభావం, నిజాయితీ ప్రవర్తన యివేమన ప్రధాన వాంఛలట! భారతదేశం మాదిరి దుర్బల రాజ్యాలపై దోపిడి సాగించడమే సామ్రాజ్య విధానంలోని ముఖ్యాశయమని భారతీయులకు స్పష్టంగా తెలిసిన విషయమే."

భారతదేశ రాజకీయాలు క్షుణ్ణంగా తెలిసిన కార్మికపక్ష పార్లమెంటు సభ్యుడు యునైటెడ్ ప్రెస్‌కు ఇలా తెలియజేశాడు: "ఈ శుష్కప్రియాలు విని విని మా సోషలిస్టులందరం విసిగిపోయాము. ఐదుగురు ప్రధానులుచేసిన ప్రకటనపట్ల భారతీయుల వైఖరి ఏ విధంగా వుంటుందో నేను చక్కగా ఊహించుకోగలను. ఈ ప్రకటనలో పొందుపరచిన అంశాలను భారతదేశానికి కూడా విలంబనం జరగకుండా వర్తింపజేస్తే బాగావుంటుందని నా అభిప్రాయం. బ్రిటిషువారి వాగ్దానాలు ఎంత త్రిరణశుద్ధిగా చేయబడినవో పరీక్షించడానికి భారతదేశం గీటురాయివంటిది. ఈ విషయాన్ని ప్రధాని చర్చిల్, ఆయన బోర్డు అనుచరులు గమనించకపోవచ్చుగాని, ఇది నగ్న సత్యం. భారతదేశం పట్ల మనం కనబరచవైఖరిపైనే, యుద్ధానంతరం ప్రజాస్వామ్య విధాన భవిష్యత్తు అంతా ఆధారపడివుంటుంది. ప్రజాస్వామ్యం, పట్ల మనకు విశ్వాసం వున్నట్లు కేవలం ప్రకటించడం కాదు కావలసింది, ప్రజాస్వామ్య స్థాపన మాత్రమే భారతసమస్యను పరిష్కరించగలదు. భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని స్థాపించినపుడు మాత్రమే భావి పౌరతికి ప్రజాస్వామ్యం సుస్థిరమై విలసిల్లుతుంది."

అధినివేశ ప్రధానుల ప్రకటనను అమెరికనులు నిష్టుర్యంగా, విముఖంగా పరిగణించినట్లు తొలివార్తలు తెలుపుతున్నవి.

ఒక సుప్రసిద్ధ రేడియో వ్యాఖ్యాత ఈ ప్రకటనను గురించి ఇలా చెప్పాడు: "ఇట్టి నిరర్థక నిర్వచనాలతో ప్రపంచం విసిగిపోయింది."

## ఉప్పువండించుకొన నివ్వవలెను

ఇండియా ప్రభుత్వమునకు బెంగాలుకౌన్సిలు విజ్ఞప్తి

కలకత్తా, మే 19:

"యుద్ధసమయములో, దేశవాళీపద్ధతులలో నైనను సరే, బెంగాలులో ఎవ్రాతనువండైనను ఎంత ముత్తమమైనను ఉప్పు వండించుకొన నివ్వవలెను. దానిని రాష్ట్రములో ఏప్రాంతమునకైనను రవాణాచేసి, అమ్ముకొన నివ్వవలెను". అని బెంగాలు గవర్నరుద్వారా ఇండియాప్రభుత్వమువారికి విజ్ఞప్తిపంపుటకు నేడు బెంగాలు కౌన్సిలువారు సిద్ధపడిరి. బీదవారికి కావలసిన ఉప్పుసప్లయి తగ్గిపోవుటవల్ల తలనని తలంపుగా నేర్పడిన అత్యవసరస్థితి నెదుర్కొనుటకును- 1943 సం॥పు క్షామముల్ల ఆరోగ్యము గోల్పోయిన మరుష్యులయొక్కయు పశువులయొక్కయు ఆరోగ్యమును, బలము స్థిరపరచుట చేయుటకును కౌన్సిలువారు ఈ విజ్ఞప్తి గావింపదలచిరి. అ. ప్రె.

## 29 వ తేదీ నుండి ఢిల్లీలో రేషనింగు

న్యూఢిల్లీ, మే 18:

మే 29 వ తేదీ సోమవారమునుండి ఢిల్లీలో రేషనింగు అమలులోనికి వచ్చును. గోధుమలు, గోధుమల నుండి తయారగు రవ్వ మున్నగు వస్తువులు, బియ్యము, చక్కెర రేషను చేయబడును. అ. ప్రె.

## ఇండియాలో కాగితం ఉత్పత్తి

30,000 టన్నులు తగ్గిపోతుందట

మిల్లులకు బొగ్గులేకపోవడమే కారణం

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, మే 19:

ఇక ఈ సంవత్సరాంతంలోపుగా దేశంలో కాగితం ఉత్పత్తి నూటికి 30 వంతులు తగ్గిపోతుందని తెలుస్తున్నది. దీనికి కారణం కాగితంమిల్లులకు తగినంత బొగ్గు లేకపోవడమేనట. లక్షటన్నుల వరకు కాగితం ఉత్పత్తి చేయాలని ఈ సంవత్సరానికి నిర్ణయించబడింది తమకు బొగ్గు సరఫరా సరిగా లేనందున ఉత్పత్తి 30,000 టన్నులు పడిపోతుందని మిల్లుల యజమానులు తెలుపుతున్నారు. అమెరికా నుంచి 20,000 టన్నుల కాగితం దిగుమతి చేయడానికి ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తున్నదని కూడా వినికిడి.

ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న కాగితాన్ని ప్రభుత్వం, ప్రజలు నూటికి 70 వంతులు ఒకరు (ప్రభుత్వం) 30 వంతులు (ప్రజలు) చొప్పున పంచుకుంటున్నారు. అంచేత ఇప్పుడు ఉత్పత్తిలో 30,000 టన్నులు పడిపోతే, ప్రభుత్వము ప్రజలు తమ అవసరాలను తగ్గించుకోవలసివస్తుంది. ఉత్పత్తిఅయ్యే కాగితంలో ప్రజలు, ప్రభుత్వం చెరిసగం పంచుకొనేటట్లు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం ఈవిషయమై త్వరలో ఒక నిర్ణయానికిరావచ్చు.

## ఆహారపదార్థముల వినియోగంలో పొదుపు

రాష్ట్రములకు ఆహారశాఖ లేఖ

న్యూఢిల్లీ, మే 19:

దేశములో ఆహారపరిస్థితులు క్లిష్టముగా నున్నందువల్ల కొన్ని రాష్ట్రీయ ప్రభుత్వములు హోటళ్ళలో వడ్డింపదగిన అనుపానముల సంఖ్యను తగ్గించినవి. మరికొన్ని విందులకు ఆహ్వానింపదగినవారి సంఖ్యను తగ్గించినవి. ఆహారపదార్థముల దుబారాను తొలగించుపద్ధతి నవలంబించి కేంద్ర ఆహారశాఖవారు యితర రాష్ట్రీయ ప్రభుత్వములకు లేఖ వ్రాయుచు, ఇదివరకే యిట్టి ఉత్తరువులు గావింపనియెడల, వెంటనే యిట్టి ఉత్తరువులు గావించుట ఉచితమని తెలిపినట్లు తెలియుచున్నది. (అ. ప్రె)

## డక్కా హిందూ విద్యార్థుల సమ్మె

డక్కా, మే 17:

సెకండరీ ఎడ్యుకేషను బిల్లుకు అనుమతి ఇవుటకుగాను నగరమునందలి విద్యాసంస్థలలో చదువుచున్న హిందూ విద్యార్థులు మే 11 తేదీని సమ్మె ప్రారంభించియుండిరి. ఈ సమ్మె నిన్నగూడ సాగెను. మే 20 తేదీన ఎండకాలపు సెలవులకు చాల పాఠశాలలను మూసివేసెదరు.

అ. ప్రె.

## పర్లాకిమిడి రాజాగారి పెట్టె పోయింది

మద్రాసు మెయిల్‌లో దొంగతనం

కటక్, మే 18:

పర్లాకిమిడి మహారాజాగారు బరంపురం నుండి కటక్‌కు నిన్న రాత్రి మదరాసు మెయిలులో ప్రయాణం చేస్తుండగా వారు కూర్చున్న పెట్టెలో ఒక దొంగ ప్రవేశించాడు. కుర్రాగార్డు జంక్షను వద్ద మెయిలు ఆగినప్పుడు, విపరీతంగా ఉక్కపోస్తూ వుండడంచేత మహారాజాగారు తాము కూచున్న మొదటి తరగతి పెట్టె తలుపును తెరచి వుంచుకున్నారట. ఒక దొంగ పెట్టెలో జొరబడి సూట్‌కేసు తీసుకు పోయాడు. అందులో కొన్ని కాగితాలు దాదాపు రూ 300 ల విలువగల వస్తువులు వున్నవని తెలుస్తున్నది. ఆదే దొంగ అదే పెట్టెలోకి రెండోసారికూడా ప్రవేశించాడు. మహారాజుగారికి నిద్ర పోయినప్పుడు వచ్చి వాడిని పట్టుకున్నారు. అంతట దొంగ రాజుగారిని ఒక తోపుతోసి దూకి పారిపోయాడు. ఇంతవరకు చిక్కలేదు. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

## "ఇక మహాత్మా గాంధి జిన్నాలు సమావేశం కావచ్చు"

మహాత్ముని విడుదల ప్రాధాన్యం: ముస్లిం లీగ్ వర్కింగ్ కమిటీ సభ్యుని ప్రసంగం

తంజావూరు, మే 20:-

"మన భేదాభిప్రాయాలను పక్కనిచుకోకుండా మీ కర్తవ్యాన్ని సాగిస్తున్నట్లయితే, ప్రపంచం మనలను క్షమించదు. పాకిస్థాన్‌ను స్థాపించుకోవచ్చునని మహాత్ముడు నిర్ణయించి నట్లయితే, తన అనుచరులు కూడా ఇందుకు ఆమోదించేటట్లు చేయడానికి గాంధీజీకి తగినబలం, పలుకుబడివున్నది" అని చౌదరి ఖాలిక్ ఉజ్జమాన్ గారు (అఖిలభారత ముస్లిలీగ్ కార్యనిర్వాహక సభ్యుడు) తంజావూరు జిల్లా ముస్లిం లీగ్ సమావేశంలో అధ్యక్షోపన్యాసంలో తెలియజేశారు.

వీరు తమ ఉపన్యాసంలో ఇంక ఇలా కూడా తెలియజేశారు. "మహాత్మాగాంధి విడుదలైనాడు కాబట్టి, భారత రాజకీయ సమస్యా పరిష్కారానికి-ఆయన పునరారోగ్యాన్ని పొందగానే-తిరిగి ప్రయత్నం చేయగల అవకాశం ఏర్పడింది. మహాత్ముడు త్వరలో పునరారోగ్యాన్ని పొందుగాక అనే అందరం ఆశిస్తున్నాము.

ఆగస్టు తీర్మానానంతరం ప్రపంచంలో మహత్తరమైన మార్పులు ఏర్పడినవి. భారత రాజకీయ, ఆర్థిక జీవితంలో ఈ మార్పులకు విశేష ప్రాధాన్యం వున్నది. భారతదేశం తన ఆంతరంగిక విభేదాలను పరిష్కరించుకొని ప్రపంచ సమస్యలను సైతం పరిష్కరించగలదని నా ఉద్దేశం. జైప్రాయి తన ప్రసంగంలో భారతదేశ సైద్ధాంతిక ఏకత్వాన్ని గురించి ప్రసంగించాడు. భారతదేశంపై బ్రిటిషు అధికార ప్రాబల్యాన్ని నిరంతరాయంగా సాగించుకోడానికి ఇదొక ఎత్తు. స్వాతంత్ర్య ప్రియులైనవారు ఈ ఎత్తును గమనించాలి. విభజించి పరిపాలించడమే ఇందులోని అంతర్యం.

గాంధీజీ - జిన్నా ఉత్తర ప్రత్యుత్తరాలను గురించి ప్రసంగిస్తూ, వీరుభయులు ఇక సమావేశం కావడానికి అవకాశం ఏర్పడిందని తెలియజేశాడు.

వీరిద్దరు ఇదివరకే సమావేశమైనట్లయితే సంవత్సరంపాటు ప్రజలు హిందుముస్లిం ఐకమత్యం కోసం సంక్షోభిస్తూ వేచివుండవలసిన అగత్యమే వుండేదికాదని కూడా ఇతడు తెలుపుతున్నాడు.

## ఢాకా అల్లరులు

నిన్నటివరకు 14 మంది చనిపోయారు

డక్కా, మే 19:

నగరంలో నేటి ఉదయము యిరువురిని పొడిచినట్లు తెలియవచ్చినది. గాయపడిన వారిలో మరియొకడు గత సాయంత్రము మరణించెను. నిన్న పోలీసులు డోలైఖాలలో తేలిన ఒక శవమును కనుగొనిరి. అది కళ్ళియుండెను. దానివక్షస్థలమున కత్తిపోటు గాయములు వుండెను. అల్లరులు ప్రారంభమైనది లగాయతు మొత్తం 14 గురు మరణించిరి. 30 మంది గాయపడిరి. పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు మానోక్ గారు యిచ్చటికివచ్చి అల్లరుల నరికట్టడానికి చేయుచున్న చర్యలను ఖుద్దుగ అజమాయిషీ చేయుచున్నారు. అల్లరుల సందర్భమున దాదాపు 100 మందిని అరెస్టు చేసిరి. దుకాణములు మూతపడియున్నవి.

నిన్న జిల్లా మేజిస్ట్రేటు జాన్ గారు ఆర్మరీ బోల్ ప్రాంత హిందూ మహమ్మదీయ ప్రముఖులను కలిసికొని మత సంబంధమైన ప్రస్తుత అల్లరులు ఆర్మనిటోల్ ప్రాంతమున ప్రారంభమగుటచే శాంతిరక్షించుట ఆ ప్రాంత ప్రజల విధి యని చెప్పెను. ఆతని కోర్కెపై ఆర్మనిటోల్ ప్రాంతములో 5 గురు హిందువులతోను, 5 గురు మహమ్మదీయులతోను కూడిన ఒక శాంతి సంఘ మేర్పరుపబడెను.

### అధికారులతో ప్రధాని సంప్రదింపులు

ప్రధాన మంత్రి సర్ నాజిముద్దీనుగారు నేటి మధ్యాహ్నము కలకత్తా నుండి వచ్చి స్థితిగతులను గూర్చి జిల్లా మేజిస్ట్రేటు పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు మున్నగు అధికారులతో చర్చించిరి. రేపు వారు కేంద్రశాంతి సంఘమువారితోను, నగరములోని వివిధ డివిజనుల అధికారులతోను చర్చించెదరు. జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరువు ననుసరించి కాఫీహోటళ్ళు ఎక్సైసు గుడికాణములు మూయబడినవి.

### విరామతీర్మాన నిరాకరణము

కలకత్తా, మే 19:

రెండుగంటలు చర్చ జరిగిన మీదట, ఢాక్కా నగరములో మరల అల్లరులు జరగకుండ ప్రభుత్వమువారు చేయజాలకపోయిన విషయమును చర్చించుటకు ప్రతిపాదింపబడిన విరామ తీర్మానము బెంగాలు ఎసెంబ్లీలో వోటులేకుండ నిరాకరింపబడెను. అ. ప్రె.

# అన్నివిధాల భారతదేశం స్వసంపన్న స్థితిలోవుంది

## ఇతరదేశాలపై ఆధారపడవలసిన అవసరం ఎన్నడూలేదని అమెరికను పత్రికవ్యాఖ్య

వాషింగ్టను, (కేబుల్ ద్వారా)

వార్ స్ట్రీటు జర్నలు భారతదేశము యొక్క పారిశ్రామిక భవిష్యత్తును చర్చించుచు ఈ క్రింది విధముగా వ్రాయుచున్నది:-

శాంతిస్థాపన యేర్పడుటకు భారతదేశము పారిశ్రామికముగా పరిపక్వావస్థ పొందనలదు భారతదేశపు పారిశ్రామికాభివృద్ధి ఆధునికమార్గములలో జరుగు అవకాశము కనిపించుచున్నది. 1943 వ సంవత్సరాంతమునకు అరువు,కవులు సహాయము ననుసరించి 83 1/3 కోట్ల రూపాయల సామగ్రి భారతదేశము చేరెను.

16 కోట్ల రూపాయల ఖర్చుతో పెలిస్తోను, తంతిసౌకర్యములను వృద్ధిచేయుటకు 1943వ సం॥లో ఒక స్కీము ప్రారంభించిరి. రాబోవు 11 మాసములలో ఈ స్కీము పూర్తియగును. ఈ స్కీము పూర్తి యైనప్పుడు భారతదేశమునందలి ముఖ్యపట్టణముల మధ్య తంతి ద్వారా జరుగు సంభాషణలు నాల్గు రెట్లు పెరుగును. దూర ప్రదేశముల మధ్య వేయు తీగెలు 1,23,000 మైళ్లు, స్థానికముగా వేయు తీగెలు 1,50,000 మైళ్లు పెరుగును. 7,87,000 మైళ్ల పర్యంతము తీగెలద్వారా మాట్లాడు అవకాశము భారతీయులకు కలుగును. ఆసియాఖండములో మరేదేశమునందును యిన్నిమైళ్ల తీగెలు లేవు.

### లోహములు, బొగ్గు

దేశరక్షణ కవసరమగు ఉక్కు (కొన్ని ప్రత్యేకరకములు తప్ప) భారతదేశములోనే ఉత్పత్తి యగుచున్నది; మిగులుగా గూడ నున్నది. 1941 వ సం॥ లో 18,96,000 టన్నుల దుక్క యినుము, 12,17,000 టన్నుల ఖడ్డీలు, 17,78,000 టన్నుల తయారైన ఉక్కు భారతదేశములో ఉత్పత్తి యయ్యెను. తాతా కర్మాగారములు అభివృద్ధియైనవి. ఈ అభివృద్ధి పూర్తియైనప్పుడు 11,50,000 టన్నుల ఖడ్డీలను తయారుచేయగలవిగా నుండును. అపరిశుద్ధమైన ఇనుమును శుద్ధిచేయుటకు భారతదేశములో బొగ్గు కిజర్యు లిప్పుడు తగినంతగా నున్నవి. ఈ కిజర్యులు 6,700 కోట్లటన్నులని అంచనా వేయబడినది. దీనిలో మేలురకము బొగ్గు 635 కోట్ల టన్నులు మాత్రమే. కనుక ఈ బొగ్గును పొదుపుగా వాడుకొనకపోయిన యెడల కొన్ని దశాబ్దములలో భారతదేశము బొగ్గును యితర దేశములనుండి దిగుమతి చేసికొనవలసివచ్చును.

మాంగనీసు ఉత్పత్తిలో రష్యాతరువాత భారతదేశమునకే అగ్రస్థానము లభించుచున్నది. భారతదేశములో ఉత్పత్తియైనంత ఇల్‌మనైటు మరేదేశములోను ఉత్పత్తి యగుటలేదు. టాల్కు, క్రోము, బక్సైటు భారతదేశములో విస్తారముగా కలవు.

### బట్టల పరిశ్రమ

భారతదేశములో మిల్లుబట్టల పరిశ్రమ కేవలము ఈ యుద్ధమువల్ల అభివృద్ధియైనది కాదు. గత యుద్ధసమయమునుండి అది అభివృద్ధి యగుచుండెను. 1914వ సం॥లో భారతదేశము తనకు కావలసిన బట్టలలో 100 కి 60 వంతులు దిగుమతి చేసికొనెను. 1914 వ సం॥నకు ఈ దిగుమతులు 100 కి 7½ వంతులకంటె తగ్గినవి. 1943 వ సం॥ములో దిగుమతులింకను తగ్గినవి.

### రసాయనిక పరిశ్రమ

1941 వ సం॥లో భారతదేశమునందు రాసాయనికసంబంధమైనవస్తువులు 80,000 టన్నులు ఉత్పత్తి యయ్యెను. పూర్వము ఇంగ్లండు, జపాను, అమెరికాలనుండి వచ్చుచుండిన సోడాఆష్ కాస్టిక్‌సోడా, సోడియమ్ బైకార్బొనేటు, బ్లీచింగ్ పౌడరు క్లోరైన్, బ్రోమైడు, మాంగనీసుతో తయారగు యితర వస్తువులను హెచ్‌సీఎమ్ కల్సు లిమిటెడ్‌వారు తయారు చేయుచున్నారు. మైసూరులో ఆల్‌కహాలు, ఎసిటోను, కాల్షియమ్ ఎసిటేటు ఉత్పత్తి యగుచున్నవి. ఇదివరకు భారతదేశములో లభ్యముకాని గంధకము, పెంటిస్థానములో విస్తారముగా కనబడినది.

సిమెంటు విషయమున భారతదేశము స్వయంసమృద్ధముగా నున్నది. సంవత్సరమునకు 11 లక్షల టన్నుల సిమెంటు యిప్పుడు భారతదేశములో ఉత్పత్తియగుచున్నది.

ఫాక్టరీలలో పనిచేయుటకు వాతావరణ పరిస్థితులు అనుకూలముగా నుండుటవల్ల భారతదేశములో పారిశ్రామికాభివృద్ధి విశేషముగా ఉత్తర ప్రాంతమున జరిగినది. మిల్లుబట్టల పరిశ్రమ ముఖ్యముగా బొంబాయిలో కేంద్రీకృతమైయున్నది. ఉక్కు పరిశ్రమ బీహారు బెంగాలులలో కేంద్రీకృతమైయున్నది. ఎడ్లబండ్లనగా, అచ్చట బొగ్గు పుష్కలముగా దొరకును.

## సాల్విన్ దాటిన చైనాసేనలు

పింకాకొండలు పట్టుకొన్నవి

చుంకింగు, మే 19:

సాల్విన్‌నదిని దాటిన చైనాసేనలు పశ్చిమశ్రేణులు ముఖంగా వచ్చి, మామిన్ కనమను దాటని బర్మారోడ్డున బర్మారస్తాకు వుత్తరాన వున్న పింకాకొండలను పట్టుకొన్నవి. ఇంకా శత్రుసేనలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నవి. 100 మైళ్ల రంగంలో యుద్ధం జరుగుతోంది మిట్కినా, భామోలమధ్య శత్రురహదారులను పైలెట్ సేనలు ఛేదించినవి. లాషియోమార్గ మొక్కటే వాళ్ల కిక శరణ్యం.

### ఉత్తరబర్మాలో సాగులేదు

ఉత్తర బర్మానుంచి ఈ మధ్యను తిరిగి వచ్చిన ఒక బర్మావాడు ఇల్లా చెప్పాడు: మోగాంగ్ నుంచి యోస్యిన్ దాకా రెండు పంటల కాలం వృథాగా పోయింది. బలవంతంగా జపానువాళ్లు పని చేయించుకుంటున్నందున గాని మిత్ర విమానాలు బాంబులు వేయటంవల్ల కాదు. మిట్కినా (50 పౌనులు) ఒక తట్టబియ్యం సూ 80 అయింది. దక్షిణ బర్మానుంచి బియ్యంవాళ్లు రానివ్వటంలేదు.

### రవాణా సౌకర్యములు

ఎద్దుబండ్లమీద ప్రయాణము చేయు పద్ధతికిబదులు క్రొత్త రవాణాసౌకర్యము లేర్పరుచుట అవసరము. ఇప్పుడు భారతదేశములో 41 వేల మైళ్లపైగా యినుపదారులు కలవు. వీనిలో సగము బ్రాడ్‌గేజి యినుపదారులు. చైనాలో 8 వేల మైళ్ల బ్రాడ్‌గేజి యినుపదారులు మాత్రమే కలవు. ఎక్కువగా రైలుమార్గములను వేయుటకును, ఇంజనులను యితర యంత్రపరికరాలను ఉత్పత్తిచేయుటకును, ప్రయాణసౌకర్యములను వృద్ధిచేయుటకును ప్లానులు తయారుచేయబడుచున్నవి. భారతదేశమంతటిలోను 3 లక్షలమైళ్ల రోడ్లుకలవు వీనిలో 76 వేల మైళ్లరోడ్లు తారు రోడ్లు; అంతకంటె ఉత్తమమైనవి గూడను. యుద్ధానంతరము 20 సంవత్సరములలో 250 కోట్ల రూపాయల ఖర్చుతో 4 లక్షలమైళ్ల రోడ్లు వేయుప్లాను నొకదానిని భారతప్రభుత్వమువారు విచారించుచున్నారు.

### ఆహారోత్పత్తి

భారతదేశ ఆహారోత్పత్తికి సంబంధించిన సమస్యలు మహత్తరమైనవిగా నున్నవి. కాని భారతదేశజనాభాగూడ విశేషమే యగుటచే ఒక్కొక్కనికి లభించు ఆహారపదార్థములు అంత యెక్కువగా లేవు. ప్రపంచములో గల మొత్తము పశువులలో మూడవవంతు, అనగా 25 కోట్ల పశువులు భారతదేశములో కలవు. 4 కోట్ల 20 లక్షల గొర్రెలు గూడ కలవు భారతదేశములో ఉత్పత్తియైనంత చెరుకుగడ మరేదేశములోను ఉత్పత్తియగుటలేదు. ప్రతిసంవత్సరమునను అమెరికా తరువాత భారతదేశమునకు అగ్రస్థానము లభించుచున్నది. దాదాపు ప్రపంచమునకు కావలసిన జనపనారయంతయు, భారతదేశమునుండి వచ్చుచున్నది. ప్రపంచానికంతకూ లక్కఒక్క భారతదేశములోమాత్రమే ఉత్పత్తియగుచున్నది భారతదేశములో లక్కఉత్పత్తి సాలుకు దాదాపు 30 వేల టన్నులు.

మొత్తంమీద యుద్ధసమయంలో ప్రపంచవాణిజ్యములో భారతదేశస్థితి అభివృద్ధియైనది. బర్మానుండి వచ్చు సూనె, బియ్యము ఆగిపోవుటవల్ల భారతదేశమునకు హానికలిగినది. కాని ఇప్పుడు యుద్ధములో తగుల్కొనియున్న దేశము లన్నింటికొకసమయమున సప్లయి చేయుచుండిన తేయాకు, నూనెవిత్తులు, పిట్టు, మాంగనీసు, క్రోములకు యితర దేశములు భారతదేశముపై ఆధారపడవలసినస్థితి యేర్పడెను.

ఒకానొకప్పుడు భారతదేశమునకు ఐరోపాలోను, జపానులోను చాలా మార్కెట్లుండెను. యుద్ధం ప్రారంభము కాగానే అవి అదృశ్యమైనవి. ఐనను ఆ మార్కెటులలో భారతదేశమునకు కలిగిన నష్టము అమెరికా సం॥ రా॥ములు, దక్షిణ అమెరికా, హైనా, ఈజిప్టులకు యగ్గువసరుకు అమ్ముటవల్ల భర్తీఅగుచున్నది.

దిగుమతులకంటె ఎగుమతులు హెచ్చుగా నుండుటవల్లను, బ్రిటిషు ప్రభుత్వమువారి యుద్ధకొనుగోళ్ల మూలకముగా లండనులో స్టర్లింగు నిలువలు పేరుకొనుటవల్లనూ యుద్ధమునకు పూర్వము యితరులకు బాకీపడి యుండిన భారతదేశము యిప్పుడు యితరులే తనకు బాకీపడ్డదేశ మైనది.

## ఎక్సుఫెల్లరు శనగమూటె పట్లకు క్లేమం

మద్రాసు శ్రీ T. R. మాణిక్క స్వామిశెట్టిగారు, మావద్ద డెలివరీ తీసుకోవలసిన శెనగమూటె 100 కండీలు లేకపు 2000/-రూపాయలు మణాసుకు, వారు డెలివరీ తీసుకోకుండుట వలన రెండువేలు మణాసులున్న, మద్రాసు శ్రీ S. R. కొండస్వామిశెట్టి అండ్ సన్సుగారు మావద్ద డెలివరీ తీసుకోవలసిన, శెనగమూటె (50) యాభై కండీలులేక పు 1000 యిప్పుడుణుసులు, వారు డెలివరీ తీసుకోకుండుట వలన యిప్పుడుణుసులున్న పరపు పు 3000/- మూడువేలు మణాసులు శెనగమూటె కట్లూరు FOR డెలివరికి ది 23-5-1944 మంగళవారము మా కట్లూరు మిల్లులో ఉదయం 9 గంటలకు పట్టికుపూలు చేయుబడును కొన్నవారు వారం రోజులలో డెలివరీ తీసుకోవలెను.

తల్లంగోవిందప్ప శెట్టి,
పామిడి, (అనంతపురం జిల్లా).

## నోటీసు

నాకు క్లయింటు అయిన విశాఖపట్నం జిల్లా పార్వతీపురం గ్రామకాపురస్థులు వ్యాపారం వృత్తిదంతులు పొన్నగంటి సత్యనారాయణగారు నాకు యిచ్చిన భోగట్టా అధికారములనుబట్టి తెలియజేయునది నా క్లయింటు కుమారుడైన పొన్నగంటి సూర్యనారాయణ అనే 22 సంవత్సరములు వయస్సు గల కుర్రవాడు దుర్వ్యయపరుడై ధనము దుర్వినియోగపరచుచు అప్పులుచేసి పత్రములు వగైరాలు వ్రాసియిచ్చుట ప్రారంభించినట్లు నా క్లయింటుకు తెలియవచ్చినది. నా క్లయింటుకుగల యావత్తు చరస్థిరరూపకమయిన ఆస్తియంతయు నా క్లయింటు స్వార్జితమై యున్నది. గాన సదరు సూర్యనారాయణ యిదివరకు చేసిన రుణములు యికముందు చేయబోయే రుణములుగాని నా క్లయింటు ఆస్తిని యంతమాత్రము బంధించనేరవనియు సదరాసామిగల్ల ఎట్టిపత్రములు వ్రాయించుకున్నవారయిననూ నా క్లయింటు తాలూకు ఆస్తిలో ఎట్టిహక్కులు పొందలేరనియు యిందుమూలముగా అందరకు ప్రకటనజేయడమయినది.

పార్వతీపురం, 16-5-1944 } డి. సత్యనారాయణ, బి. ఏ., బి. యల్., అడ్వొకేటు.

ఉచ



నల్లచర్మాన్ని అందపర్చుటకు శాస్త్రీయప్రక్రియ

"ఫ్లోరోజోన్"సహాయంతో, అందరు మాచిమెచ్చుకొనే ముద్దులొలుకు ముఖారవిందాన్ని పొందవచ్చును. ఇది మురికిని పోగొట్టటానికి శాస్త్రీయంగా తయారుచేయబడ్డది. అనేక సంవత్సరాల పరిశోధనా ఫలితం. ఇందులో ఓజోన్, అమ్మోనికిన్ ద్రవ్యాలు కలిసినవి. ఇవి చర్మములోనికి చొచ్చుకొనిపోయి అచట చర్మవర్ణములకు ఆధార భూతములైన రంధ్రములపై పనిచేయును. "ఫ్లోరోజోన్" చర్మమును పోషించి, మొటిమలు, మచ్చలు మొదలైన వాటిని పారద్రోలును. దాన్ని వాడటం చాల సులభం. ఏమీ హాని చేయదు. ఒక సీసాతెచ్చి వాడుకుంటే, త్వరలోనే మీ శరీర మార్పుకు మీరే ఆశ్చర్యపోతారు. పూర్తిమోతాదు ఒక సీసా రు 4/-. "ఫ్లోరోజోన్" యిపుడు నవనీతంగా కూడ దొరుకుతుంది. బుడ్డి రు.5/4.

**FLORY LTD.,**
P. Box No. 875, Bombay.
చెన్నరాజధానికి డిస్ట్రిబ్యూటర్లు:-
సౌత్ ఇండియా ఏజన్సీలు:
117, ఆర్మీనియన్ వీధి,
మద్రాసు.

స్త్రీలు పురుషులను ఎట్లు వశ పర్చుకొందురు

పురుషులు తమతోటివారి ఆదరణ ఎట్లు బడయగలరు

మీ కాలేయమునుంచి ప్రేగులలోనికి అనుదినము రెండుపింట్ల పైత్యరసము స్రవించునిచో, మీరు తినిన ఆహారము మీ ప్రేగులలో కుళ్లిపోవును. ఇది మీ శరీరమునంతను చెరచును. మీ నాలుక, చర్మము పచ్చ పడును, మొటిమలు లేచును. కాంతివిహీనమైన కళ్లు. శ్వాస వాసనవేయును. రుచి తప్పును. అపానవాయువు ఉద్భవించును. తలతిరుగుడు, తలనొప్పి మొదలగునవి ప్రాప్తించును. మీరు చూచుట దుస్సహ్యముగాను, దుర్వాసన వేయును. దీర్ఘాలోచనాతత్పరులగుదురు. ప్రతివారు మీ వద్ద నుంచి వెళ్లిపోదలంతురు.

విరేచనకారులు పనిచేయవు. యేలన అవి ప్రేగులకొసలను మాత్రము కదల్చును. అది మీలో కుళ్లిన కల్మషమును పోగొట్టదు.

పైత్యరసముయొక్క ప్రవాహమే యీ క్రుళ్లిన కల్మషమును పోగొట్టును. ఈ పైత్యరసమును ఎక్కువగా స్రవింపజేయు హానిరహితమైన మూలికల ఔషధమే కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు. కార్టర్సులో రసభస్మము లేదు. హానిరహితమయిన మూలికలసారమే గలదు. మీరు మీ అందమును తిరిగి సంపాదించుకొనవలెనన్న కార్టర్సు లిటిల్ లివర్ పిల్సును, నేటినుంచి ఆ విధానము ననుసరించి చేపించుడు.

CARTER 40 M


# "స్వామినాథన్‌గారి చేతిలో నేను కీలుబొమ్మను"

## ఐ. సి. ఎస్. ఉద్యోగికేసులో రెండవ ముద్దాయి వాఙ్మూలం

నేను స్టూ అర్టు ఇంక్వయిరీలో ఎక్కువగా ధనమును-శక్తిని ఖర్చుపెట్టితిని

రాజమండ్రి, మే 18:

శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్. కె. అచ్యుతరామయ్యగార్లమీద తేబడిన క్రిమినలు కేసులో స్పెషలు మేజస్ట్రేటు రావుబహద్దరు టి. యస్. రాజమయ్యగారు మే 8 మొదలు మే 16 ఆదివరకు మొదటిముద్దాయి శ్రీ స్వామినాథనుగారికి ముప్పదిమూడు ప్రశ్నలు వేసిరి. ఈ ప్రశ్నలకు శ్రీ స్వామి నాథనుగా రిచ్చిన జవాబులను రికార్డుచేసిరి.

మే 17, 18 తేదీలలో రెండవముద్దాయి యిచ్చిన దీర్ఘవాఙ్మూలమును స్పెషల మేజస్ట్రేటు గారు రికార్డుచేసిరి. ఈ స్టేటుమెంటులోని ముఖ్య భాగములను యీక్రింద పొందుపరచుచున్నాను:

"2-9 43 తేదిని యీ ద్రవ్యాపహరణమునకు సంబంధించిన కొన్ని విషయములను మెహిబుల్లాగార్కి తెలియజేసితిని. ఈ గాథలో నేను ముఖ్యపాత్రను ధరింపలేదు.

నేను 1918లో రెవిన్యూ డిపార్టుమెంటులో జేరితిని. 1942 డిసెంబరు ఆఖరువరకు యిన్నిసంవత్సరములు, మేజస్ట్రీరియల్ క్లార్కుగా పనిజేసితిని. కాకినాడలో ఆరు సంవత్సరములు బెంచికోర్టులలో సబ్‌స్టాగా పనిచేసితిని. ఈ కాలములో నే నొక్కతప్పు అయినను చేయలేదు గవర్నమెంటుకు జెందవలసిన జరిమానా సొమ్ము ఏమియుపోలేదు. 1939 సెప్టెంబరులో రాజమండ్రి సబుకలక్టరు ఆఫీసులో చార్జి పుచ్చుకొంటిని. శ్రీ స్వామినాథన్‌గారు నన్ను మేజస్ట్రీరియల్ సబ్‌స్టాగా నియమించిరి. కొన్నిరోజులు లంచనతరువాత ఎస్టేటులయ్యాండుఆక్టు పనిని నాకు వప్పించిరి. ఒక్కసంవత్సరములో సగదురూపకముగైతే నేమి, కోర్టుఫీజుద్వారాఅయితే నేమి 3200 ఎస్టేటులయ్యాండు ఆక్టుకేసులలో 42 వేల రూపాయలు నాచేతిమీదుగా వెళ్లినవి. ఆడిటర్లు ఒక్క తప్పునైనను పట్టుకొన లేకపోయిరి.

ప్రస్తుతము విచారణలోనున్న ద్రవ్యాపహరణ కేసులో 29-1-39 తేదీని మొట్టమొదటిసారి ద్రవ్యము అపహరింపబడెను శ్రీ జోస్యుల యజ్ఞనారాయణగారు అమీను, ఆఫీసులో యజ్ఞనారాయణగారు ప్రధాన పురుషులలోనొకరు. ఈ ద్రవ్యాపహరణ కేసులో కట్టకడపటిసారి 8-12-42 తేదీన సొమ్ము అపహరింపబడెను.

ఆఫీసులో నాకట్టి స్థానము లేదు నేను కొత్తవాడిని. ఆఫీసులో జరుగుచున్న కొన్ని విషయములు నాకు చాలా చింతగా నుండెను. కాకినాడలో నుండగా నేనట్టి విషయములకు అలవాటు పడలేదు. ఆఫీసు వాతావరణమున బట్టి నా మనస్సాక్షిని తోసిరాజనకూడ, ఒకటవ ముద్దాయికి దాసానుదాసుడుగా నుండవలసి వచ్చెను.

ఈ కష్టకాలములో ఉద్యోగరీత్యా నేనేమి చేసినను మొదటి ముద్దాయి ఆజ్ఞలకులోబడి చేసితిని. 1942 అక్టోబరువరకు నేను ధైర్యముగా నుంటిని. అప్పుడు భాస్కరరావుబాబుగారు మా ఆఫీసును తనిఖీచేసిరి. వివరములు తెలియకపోయినను రాజమండ్రి సబుకలక్టరు ఆఫీసులోని లోటు లెవ్వియో శ్రీ భాస్కరరావు నాయుడుగారికి తెలుసును. ఈ విషయములను చాలవరకు ఇన్స్పెక్షనులుగారికిని, వీరభద్రయ్యగారికిని తెల్పితిని. వారు నా స్థితిని చూచి విచారించుటయే గాక నా మెడచుట్టుకు త్రాడును గట్టిగా బిగించుటకు యత్నించిరి. స్టూఆర్టు ఇంక్వయిరీ ఫలితమును తెలుసుకొనుటకు నేనును, గురులింగాచార్యులును పడినపాట్లు వీరభద్రయ్యగారికి తెలుసును. అప్పుడు వీరభద్రయ్యగారు లేబరు కమిషనరుకు పెరసనల్ అసిస్టెంటుగా నుండిరి.

నన్ను 8-3-43 తేదిని రాజమండ్రి నెం 1 టవున్ పోలీసుస్టేషనుకు ఏలూరు నుంచి తీసికొని వచ్చిరి. నా మీదనున్న మూడు చార్జిషీటుల విషయమై ఏమైన సంజాయిషీ యిచ్చెదరాయని పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరుగారు ప్రశ్నింపగా నన్ను విచారణ జరుపు కోర్టువారి అనుమతి లేనిది యివ్వనని చెప్పితిని. అందుచేత యీ ద్రవ్యాపహరణ కేసులోని పెద్ద మొత్తములకు సంజాయిషీ నిచ్చుటకు అవకాశము లేకపోయినది పెద్దాపురము సబుడివిజనలు మేజస్ట్రేటుగారగు శ్రీ కృష్ణస్వామి పిళ్లెగారు యీ కేసులను విచారించుటకు ప్రారంభించిరి విచారణలో నా పక్షమున న్యాయవాది పరిచేయుచున్నట్లు కూడ వారు గుర్తించలేదు నేను డాక్టులో నుండగా వారు నాకు చేసిన సూచనలను బట్టియు, శ్రీ స్వామినాథన్‌గారిని ప్రాసిక్యూషన్ సాక్షి విచారించక తరువాతగాని నామీద చార్జిమెంపబడ్డని పబ్లికు ప్రాసిక్యూటరు గారి సూచనను వారు నిరాకరించినందునను, నేను సంజాయిషీ యిచ్చుటకు అవకాశము లేకపోయినది. 1948 అగష్టులో యీ కేసులు విచారణ జరుగుచుండగా నాకు వకసారి అవకాశము చిక్కెను. నేను సబుజయిలులో నుండగా రాజమండ్రి పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరుగారు నన్ను చూచుటకు వచ్చిరి. అన్ని యస్. పి. ఆర్డరును నాకు చూపించిరి. ఈ యస్. పి. ఆర్డరును చూచినతరువాత క్రిమినలు ప్రాసీజరుకోర్టు 162 శెక్షనుక్రింద పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరుగారు నన్ను విచారించిరి. అప్పుడు నేను యిచ్చిన సంజాయిషీలో 800 రూపాయలకు, 500 రూపాయలకు, 75 రూపాయలకు, 163-9-0 లకు వివరములను తెల్పితిని. అనిట్లు అపహరింపబడినవి తెల్పితిని. 1943 ఆగష్టులో నే నా సంజాయిషీ నిచ్చితిని. అశ్రద్ధగా మసటచే నా కన్‌ఫెషన్ స్టేటుమెంటులో యీ విషయములనరించి ముచ్చటించలేదు.

1943 ఫిబ్రవరిలో రెవిన్యూబోర్డువారు నా మీదను, యీ కేసులకు సంబంధించిన ఆఫీసర్లు మీద ను డిపార్టుమెంటల్ విచారణ జరుపమని కలెక్టరుగారికి వ్రాసిరి. ఉద్యోగస్థుల పేర్లను బోర్డువారికి పంపిరి. శ్రీ గజపతిరావు నాయుడుగారిని ప్రాసిక్యూషను సాక్షిగా యిక్కడ విచారించక పోయినను వారి పేరు బోర్డు పంపిన లిస్టులో నుండెను. బోర్డువారి సూచన ప్రకారము ఎట్టి విచారణ జరిగినట్లు కనిపించదు. శ్రీ ఉద్దండ రామయ్యగారు రీవిషయమును వప్పుకొనిరి. శ్రీ ఉద్దండ రామయ్యగారు పంపిన సగము సగము సంజాయిషీని ఆధారము చేసికొని జిల్లా మేజస్ట్రేటుగారు బోర్డువారికి రిపోర్టులను పంపిరి. అన్ని రికార్డులను చూచిన జిల్లా మేజస్ట్రేటు, ద్రవ్యాపహరణమును గురించి ప్రత్యేకముగా విచారణ జరిపిన జిల్లా మేజస్ట్రేటు యీ కేసులో సాక్ష్యమును యివ్వలేదు. గవర్నమెంటుకు పంపిన రికార్డులు నామీద ద్వేషము కలుగునట్లు, నా విచారణ విషయమై తప్పు అభిప్రాయములు కలుగునట్లు వుండెను.

తప్పుచెలానులు తయారుచేయుటలో నేమి, గడ్డుమాసములకు జెందిన జరిమానా స్టేటుమెంటులను తిరిగి వ్రాయుటలో నేమి, చెలాను రిజిష్టరులు, జరిమానా రసీదుబుక్కులు యీ విషయములకు సంబంధించిన విషయములను సృష్టించుటలో నేమి, స్టూ అర్టుగారి విచారణలో యిందుకు తగినట్లుగా సాక్ష్యము యిచ్చుటలో నేమి, నేను మొదటి ముద్దాయి చేతిలో కీలుబొమ్మగానుంటిని. మొదటి ముద్దాయి చేతిలో నేను "కీలుబొమ్మగానుండుట" పట్ర అయినచో నేను సకాలములో నా నేరమును వప్పుకొందును.

అపహరింపబడిన సొమ్ములు 1-4-0 మొదలు 800 రూపాయలవరకున్నవి. అందలి పెద్ద మొత్తములు నేను అపహరించినట్లు నేనాలోచన ఈక్రింద పరిస్థితులను గుర్తించినచో చిన్న మొత్తములు ఒకటవముద్దాయి చేతిలోపడెననియు, సబుప్రెఫెక్టుకి జేరలేదనియు ఇందు హాస్యాస్పద మేమియు లేదనియు స్పష్టమగును.

ఒకటవముద్దాయి తమ డివిజనుకు పరిపాలించుటకు అవలంబించిన పద్ధతులను అప్పటిలో జిల్లా మేజస్ట్రేటుగా నున్న శ్రీ సత్యనాథముగారికి బాగా తెలుసును. అండరువుడ్డు గారు గవర్నమెంటుకు పంపిన రిపోర్టుమీద శ్రీ సత్యనాథన్‌గారు వ్రాసిన ఎండార్సుమెంటును చూడ కోరుతాను.

శ్రీ భాస్కరరావుగారు స్టూఆర్టు ఇంక్వయిరీకాలములో అన్ని జరిమానా స్టేటుమెంటులను మాకు అందుబాటులో నుండునట్లు చేసెను. స్టూఆర్టు ఇంక్వయిరీ సందర్భములో చాలా ధనమును శక్తిని ఖర్చుపెట్టితిని. ఇందుకు ఫలితముగా నా కీవయస్సులో దీర్ఘమగు కారాగృహశిక్ష సంభవించినది

శ్రీ గురులింగాచారిగారు తమగద్దెనున్న లేఖఫయిళ్లను కోర్టువారికి పంపివేసి నా మీదనున్న పెక్కు ప్రాసిక్యూషనులలో ఒక్కదానినుండి అయినను రక్షించెదరని నమ్ముచున్నాను.

1942 ఏప్రిల్ మధ్యలో మొదటి ముద్దాయి సెలవుతీసికొని యిక్కడనుండి వెళ్లిపోయెను. స్టూఆర్టు ఇంక్వయిరీ సందర్భమున నాకివ్వవలసిన సొమ్ము కోర్టు బాబు సొమ్ము నాకివ్వకుండ వెళ్లిపోయెను. ఈ ధనము నిమిత్తము నేను అనేక సార్లు గుమాస్తాలు చెన్నపురి వెళ్లితిని. స్వయముగా వారిని కలుసుకొంటిని. నాకిమిత్రులచేత చెప్పించితిని. కాని స్వామినాథన్‌గారు ఎప్పుడును యీ విషయమును దాటవేసిరి.

1943 జూను 21 వ తేదిని, జగ్గంపేట మకాములో నన్ను కృష్ణస్వామి పిళ్లెగారు యెత్తిపొడిచిరి. నేను చిక్కులలో నున్నందున ఉద్యోగస్థులను బయటపెట్టగద్దనిరి. శ్రీ పిళ్లెగారు చేసిన రిమార్కులనుబట్టి చూడగా నాకును స్వామినాథన్‌గారికిని గల వ్యాపారమును గురించి శ్రీ స్వామినాథన్‌గారు వారికి చెప్పినట్లు స్పష్టమయ్యెను. శ్రీ ఉద్దండరామ పిళ్లెగారు వక్కకంపెనీయింటులోకూడ నన్ను విచారింపకుండుటయు, తక్కిన విషయములబట్టియు చూడ మొదటి ముద్దాయి వారికోరికలను ఉద్దండరాము పిళ్లెగారికి అందజేసినట్లు స్పష్టమగుచున్నది.

ప్రిమిలు ప్రాసీజరుకోర్టు 164 శెక్షను క్రింద 2-9-43 తేదిని నేను యిచ్చిన స్టేటుమెంటుకు ఈ స్టేటుమెంటు అనుబంధము. నాకన్‌ఫెషను స్టేటుమెంటుకు కూడ యీ స్టేటుమెంటులో వకభాగము క్రింద తీసికొనకోరుచున్నాను. కోర్టువారు, ప్రజలు సంగతులు గ్రహించి తీర్పునిచ్చెదరుగాక!

(స్వ. వి)

# గుంటూరు మండల స్వరాజ్యపక్షము

రాష్ట్రములలో ప్రజాప్రభుత్వాలు యేర్పడవలె

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, మే 17:

నిన్నటిదినము గుంటూరులో నవయుగ ముద్రణాలయములో సమావేశమైన గుంటూరు మండల స్వరాజ్యపక్ష సాధారణ సమావేశమందు మహాత్మాగాంధీగారిని విడుదల చేసినందులకు వేలకు ప్రభువులు అభినందించుచూ తీర్మానించిరి. ఈ విడుదల రాజకీయ ప్రతిష్టంభనముగింపుకు నాంధ్రకు అవకాశ మిచ్చునని యు, కాంగ్రెసు నాయకులు ప్రభుత్వము తదితర పక్షముల వారు తక్షణం కృషిచేసి రాష్ట్రములలో ప్రజాప్రభుత్వములు నెలకొల్పుటకు తోడ్పడవలెనని ఆశించిరి. అదే తీర్మానములో కేంద్ర శాసనసభను రద్దుచేసి 1935 ఇండియా ప్రభుత్వ చట్టముక్రింద రాష్ట్రశాసన సభలనుండి ఎన్నుకోబడిన నూతనకేంద్ర శాసనసభను ప్రారంభించుటకు వైస్రాయిని కోరిరి.

గుంటూరుజిల్లాబోర్డుపునర్నిర్మాణం

అనధికార సభ్యులచే పునర్నిర్మాణము చేయదలచిన గుంటూరుజిల్లాబోర్డులో స్వరాజ్యపక్షమునకు తగు ప్రాతినిధ్యమొసగవలెనరియు, యీ సందర్భములో అధ్వాయిజరు శ్రీ ఆస్టిను గారితో సంప్రతించుటకు ఒక రాయబారవర్గ మేర్పాటు చేసిరి.

యీ సభకు శ్రీ పొత్తూరు వెంకటప్పయ్యపంతులుగారధ్యక్షతవహించిరి.

## సమావేశాలు

ఆంధ్ర ఆయుర్వేద వైద్యమండలి

పైమండలి కార్యవర్గ సమావేశం ఈ 25 వ తేదీన బెజవాడ రామమోహన లైబ్రరీ భవనంలో జరుగునని మండలి కార్యదర్శి డాక్టర్ పసుపులేటి కృష్ణమూర్తిగారు వ్రాయుచున్నారు.

అ. భా. ఆర్యవైశ్య యువజన మహాసభ

అదివరలో ప్రకటింపబడినట్లు అఖిల భారత ఆర్యవైశ్య మహాసభలు ఈ నెల 24, 25 తేదీలలో గాక జూన్ 4, 5 తేదీలలో జరుగునని అఖిలభారత ఆర్యవైశ్య యువజనమహాసభ కేంద్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి త్రిపురనేని లక్ష్మయ్యగుప్త గారు ఖరీదేడునుంచి వ్రాయుచున్నారు.

ఆర్యవైశ్య కవిపండిత పరిషత్

కురిచేడు గ్రామంలో ఈ మాసాంతమున జరుగునని ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి కవికిశోర జ్వాజి సుబ్బరాయ గుప్త సిద్ధాంతిగారు వ్రాయుచున్నారు.

కొండా వెంకటప్పయ్య పంతులుగార్కి సన్మానం

దేశభక్త వెంకటప్పయ్య పంతులుగారు అనారోగ్యంగా వుండి చికిత్స పొందుటకై బెనుగూరు వెళ్లియున్నందున వారి సన్మానసభ జూన్ 1 వ తేదీకి వాయిదా వేయబడిందని మా అనంతపురము విలేఖరి వ్రాయుచున్నాడు.

వేమన గ్రంథాలయం

11 వ వార్షిక సమావేశం 20 వ తేదీన జరుగలేదు. కారణాంతరములచే వాయిదా వేయబడిందని కార్యదర్శి వ్రాయుచున్నాడు.

గాంధిజీ ఆరోగ్యానికి నవగ్రహ హోమం

రాయచోటి, మే 18: గాంధిజీకి సత్వర ఆరోగ్యప్రాప్తి కలుగ గలందులకై స్థానిక ఆర్యవైశ్య బృందంవారు కన్యకాపరమేశ్వరీ ఆలయంలో నవగ్రహహోమం 23 నుంచి 25 వరకూ జరుపుచు కార్య యించుకొనిరి.


K బ్రాండ్
మంచి టెన్‌షన్‌గల
ఇత్తడి
ఘుట్టి ఉక్కుకన్న బలంకలది
ఐనా ఇత్తడికుండవలసిన అన్నికావలసిన లక్షణములు కలిగియుండును

మా యితర రకములు, ఇత్తడి: నూకావడనములకు వావల్ ఇత్తడి.
బోల్టసు, నట్లకు, మెషీనుపనులకు కట్టింగ్ ఇత్తడి మంచిది.
మార్కెటులో వాటికంటె చాలమంచిది మామూలు ఇత్తడి.
విశిష్టమైన పాళ్లతో అగ్గరిచ్చిన ఇత్తడి చేయబడును: 65/35, 70/30, 80/20, 90/10 పాళ్లలో, మంచి కండిషన్‌లో దొరకును.
ఇంగాట్లుగా (చుట్టబడిన భాగము) ముక్కలుగాను, బద్దలుగాను, తీగెలుగాను దొరకును.

K బ్రాండ్
మిశ్రమములు
మిగతా K బ్రాండ్ మిశ్రమములు ఇత్తడి, రాగి, తుత్తునాగం, పైపులోహము, ఒరుసుకు పోనటువంటి లోహము దీని క్రిందకే వచ్చును.
పై ప్రచురింపబడిన లోహ మిశ్రమములు కోరిన పంపబడును.
కమని మెటల్ రిఫైనరీ అండ్ మెటల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.
జయపూర్.
(జమునాబజారుస్టేటులో స్థావరము)
బి. బి. సి. ఐ. రైల్వే

Descriptive folders on any of the above alloys will be supplied on request, to Bombay Office, Devkaran Nanjee Building, Elphinstone Circle, Fort, Bombay Tel. No. 30586



"లివరైట్స్"
పిల్లలకడుపులో బల్లిదాడి

# చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికినంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును చెవిటివారు స్వచ్ఛముగావిందురు చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునసవలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈ ఔషధముచే చేసకుచేలు చెవిటివారు బాగుగా విన గల్గుచున్నారు ధర రు 10 పోస్టేజి వేరు
ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, వైనాబజారురోడ్డు, మద్రాసు,

బియ్యం, పిండి మిల్లు యజమానులకు!
యెమెరీ వాడుకదారులందరికి
"అలిరాక్సు" సింతెటిక్ యెమెరీ
"అలిరాక్సు" సరిమైన యెమెరీ
తయారుచేయువారు:—E. K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P.O.
ఇది మొదటి తరగతి యిండియన్ పదార్థము. విదేశములనుండి దిగుమతి చేయబడుచున్న ఉత్తమతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమయినదిగా కాకున్నను, దానితో సమానమయినదిగ పరిగణింపబడినది. ఇతర యెమెరీలతో యెమెరీకన్నను మిల్కులు మేలైనది.
"అలిరాక్సు" ఇండియాగవర్నమెంటు సప్లయి డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది. నదరు డిపార్టుమెంటువారు, ఇండియన్ రైల్వేలకు పైమూడునెలలవారికిని సప్లయి చేయబడుచున్నది ఇతర వివరములకు:
M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.
P. B. No. 42, MADRAS.

జాంబక్‌నువాడి మీ కాలి సంకటములను పోగొట్టుకొనుడు
ప్రతిరాత్రి దానితో మర్దన చేయుడు
బాధపడ్డింపు పాదములకు, వాచిన చీలమండలకు జాంబక్ తోసాటి పోరాటిలేదు. అనుదినము దీనితో చీలమండల క్రింద, అరికాళ్లకు, వ్రేళ్లనడుమ మర్దనచేయుడు. జాంబక్ లోని పరిపక్వమైన మూలికా తైలములు చర్మంలోనికి సులభముగా యింకి నొప్పిని మంటను త్వరలో తగ్గించును. కాయలను పోగొట్టును, పసర్లను మాన్పును తిగ్గి సుఖమును పొందుదురు.
ఏజంట్లు:—
మెసర్సు దాదా అండ్ కో.,
పి. టి., మదరాసు.
ఎల్లప్పుడు జాంబక్ నే వాడుడు.

ZAM-BUK
జండుపులకు ప్రత్యేకమైనది.

మీకు జీవితావసరములైన
తిండి
బట్ట
బొగ్గులు
కావాలా?
లేక


రైలుప్రయాణం కావాలా?

రెండూకూడా కావాలంటే వీలులేదు. భారతదేశాన కంతకూ ఆహార పదార్థాలు అవసరం. వాటిని అన్ని ప్రాంతాలకు పంపడానికి రైళ్ళు హామీగా వుండలేవు. తెలిపిలేకుండా ప్రయాణం చేసే వారందరికీ చోటు యివ్వలేదు, కావలసినన్ని ఇంజనులు లేవు; ప్రయాణీకుల కైటెలులేవు; సామాను బళ్ళు లేవు.

పైన చెప్పిన రెండు పనులలో రైళ్లు ఏదో నొకదానిని మాత్రమే నిర్వహించగలవు. భారత దేశానికి రైళ్లు చెయ్యవలసిన విధి అందరికీ తెలుసు ఆహార ధాన్యాలు, బట్టలు, బొగ్గులు ఇవి ముఖ్యంగా రవాణాలు కావాలి. ఇవి జీవిత అవసరాలు. ఇవి లేకపోతే ప్రజలు మరణిస్తారు. రవాణాలు ఎక్కువగా చేస్తూవుండడం చేతనే రైళ్ళలో యిప్పుడు జనం క్రిక్కిరిసి వుంటున్నారు; వారికి సుఖంలేకుండా పోతున్నది. అందుచేతనే, మీరు యిళ్ళదగ్గరే వుండిపోవాలి. తద్విధంగా చేస్తే, మీ కుటుంబావసరమైన ధాన్యాలు మీకు అందగలవని నమ్మవచ్చును.

ప్రయాణాలు తగ్గించండి

AAA 681. T. G.

ఇతర ఔషధములకు లొంగని తీవ్రమగు నా లివర్ జబ్బును పోగొట్టి, నన్ను కాపాడినది.

— అన్ని చోట్ల అమ్మబడును. —

జమిందార్ వెంకటరమణయ్య & సన్స్,
మైలాపూరు, మద్రాసు.
సబ్ ఆఫీసు: కుంభకోణం.
బ్రాంచీలు:- కలకత్తా, బొంబాయి, బెంగుళూరు, తిరుచినాపల్లి, లక్నో, విజయనగరం.


## ముఖ్య గమనింపు

ఆనందసుధ:- బంధనతకు, అందువలన కలిగిన సమస్తవ్యాధులకు 8 బి॥ రు. 2/8

సుధాకస్తూరివటి:- అజీర్ణము, జ్వరము మొ॥ వ్యాధులకు 50మా॥ అ. 8

ఆరోగ్యసుధ:- సమస్త మహా వ్యాధులకు 60 మా॥ రు. 4

స్త్రీసుధ:- స్త్రీల సమస్తవ్యాధులకు 60 మా॥ రు. 3

భృంగామలకతైలం:- సమస్తశిరోవ్యాధులకు 4 బి॥ రు. 1

మాదీఫలరసాయనం:- సమస్త పైత్యవ్యాధులకు 4 బి॥ రు. 1

పై మందులు అందరికిని విరివిగా నష్టలు చేయబడును. మా వద్ద బ్యాంకను 250 రకముల మందులు తయారు

డా॥ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి & సన్సు
రాజమండ్రి (M. S. Ry.)

## వివేకవంతులైన తలిదండ్రులు

వివేకవంతులైన తలిదండ్రులు తమ కుమారుడు ఐ. ఎ. ఎఫ్. లో కమీషన్డు ఆఫీసర్ పైలట్ గా పనిచేయుటకు అనుమతింతురు. ఈ యుద్ధము ముగిసిన తరువాత, పూర్తిగా ట్రెయినింగు అయిన ఐ. ఎ. ఎఫ్. పైలట్ పౌర సంబంధమైన విమాన యానములో భాగముగా జీతము లభించు విధ రకములైన

ఉద్యోగములకు కావలసియుండునని తెలిపినగల తలిదండ్రులు తెలిసికొందురు. అందుచేతనే మేము తన దేశమును కాపాడుటకు తోడ్పడిన వ్యక్తిగత రంగమునకు సమర్థులై యుండదలచిన తమ కుమారునకు వివేకము గల తలిదండ్రులు దీవించి ప్రోత్సాహమొసంగి పంపెదరు.

17½ మొదలు 28 సం॥ల లోపు వయస్సుగల అభ్యర్థులు ఐ. ఎ. ఎఫ్. లో ఆఫీసర్ కాడెట్సుగా చేరుదురు. వారికి రోజుకు రు 5-4 లున్ను వివాహితులైనచో నెలకు రు 55/-లున్ను ఇవ్వబడును. నివాస వసతి, భోజనము దంతచికిత్స, వైద్యచికిత్స ఉచితము. విమానమును నడుపుటలో యెలిమెంటరీ ట్రెయినింగు జయప్రదముగా పూర్తిచేసిన వారు నెలకు రు 405/-ల జీతము మీద ప్రొబేషన్ కమీషన్డు ఆఫీసరు పైలట్ ఆఫీసరుగా నియమింపబడుదురు. ఆ ప్రొబేషనరీ కాలము అయిన తరువాత, నెలకు రు 490/-ల జీతముమీద పైలట్ ఆఫీసరుగా నియమింపబడెదరు. ఆరు నెలలు తృప్తికరముగా పనిచేసిన తరువాత, నెలకు రు 530/-ల జీతముమీద ఫ్లయింగు ఆఫీసరుగా నియమింపబడుదురు. తరువాత ప్రమోషను, తన శక్తి సామర్థ్యములమీదను, యెస్టాబిషుమెంటులో ఖాళీలు వచ్చిన దాని మీదను ఆధారపడి యుండును. వివాహితులకు హెచ్చు జీతము యివ్వబడును.

I. A. F. Z 2290 దరఖాస్తుఫారము యేరిక్రూటింగు ఆఫీసులో నైనా, జనరల్ పోస్టాఫీసు, పోలీసు కమీషనరు, ప్రొవిన్షియల్ సెలెక్షన్ బోర్డు శెక్రటరీ, లోకల్ డిస్ట్రిక్టు మేజస్ట్రేటువద్ద నైనా దొరకును. ఐ. ఎ. ఎఫ్. లో చేరి విమానము నందు పనిచేయుడు.


Fly with the I.A.F

935


# త్వరలోనే మిట్కినా పతనం

## ఇంఫాల్‌రంగానికి విమానాల్లో మిత్రసేనలు

సింహళం, మే 20: మిట్కినాపై మూడువైపుల మిత్రసేనలు దూసుకురావటం, నాల్గోవైపు విరామతినది వుండటం, పట్టణంలోని శత్రుసేనకు తిరుగుబాటు లేకపోవటం, మిట్కినాపతనం ఘడియల్లోపడటం-ఆరఖాన్‌రంగంనుంచి ఇంఫాల్‌రంగానికి విమానాల్లో మిత్రసేనలు దిగుమతి అవటం - కొహిమారంగంలో శత్రుతిరుగుదాడులు - బిషణ్‌పూర్ మోగాంగురంగాల్లో మిత్రపురోగమనం-ఇవీ ఇవాళ యుద్ధవిశేషాలు.

అ. ప్రె. యుద్ధలేఖిని గోపాలన్ ఇల్లా వ్రాస్తున్నాడు: మిట్కినా విమానాశ్రయం మనచేతుల్లోపడ్డ 24 గంటల్లోకల్లా సేనలకు కూడ విమానంలో దిగాను. విమానాశ్రయాన్ని పనవాళ్లు బాగుచేస్తూండటం చూశాను 17 వ తేదిన అమెరికా సేనలు కచిన్ సేనలు మిట్కినాపై దండు పెడితేనయి. కచిన్ యువకనాయకుడు నదిని దాటటానికని నీళ్లల్లోదిగాడు సగందూరం వచ్చేసరికి పాముకరచింది. కాలు యింతలావైపోయింది. సోలి సామ్మసిల్లిపాయ్యాడ. అయినా స్ట్రెచర్‌పై ఎక్కనంటాడు. అల్లాగే గుర్రంపైనెక్కి మనలక్ష్యాన్ని చూపించిందాకా విశ్రాంతి తీసుకోవటానికి ఒప్పుకోలేదు. అతడల్లా ధైర్యంచేసి దారిచూపకపోతే ఆసేన పని గగనమే అయ్యేది. విమానాశ్రయం దగ్గరకు వచ్చేప్పటికి శత్రువిమానాలేవీగూడా అడ్డుతగలక పోవటంవల్ల దాన్నంతగ శత్రువు ఉపయోగించటం లేదని తేలిపోయింది.

మామూలు రోజుల్లో పదివేలుపైగా మిట్కినాజనాభా వుండేది. బర్మాకు నడిబొడ్డు అనవచ్చు. ఇది మనచేతుల్లో పడిందంటే మనయుద్ధకాంక్షాన్ని ఎటుబడితే అటు తిప్పొచ్చు ఐరావతినదిమిట్కినాచుట్టూ చక్కగా వంకర తిరిగింది చిన్నచిన్న కొండలు తొంగిచూస్తూ వుంటయి. దగ్గరలోనే 88 విమానాలు దిగటానికి ఒక విమానాశ్రయంవుంది. దీన్ని చక్కని రన్నవే కేంద్రం చెయ్యవచ్చు. అయితే ఏనాడూగూడా ఈ విమానాశ్రయాన్ని వాడు వాడుకన్న పాపాన పోయినట్లు లేదు. పట్టంలో రక్షణకు తగినంత సేనలేకపోవటంవల్ల ఇల్లా వదలివేసి వుండవచ్చు. మనం ఇక్కడకు వచ్చి ఇంతకాలమైనా ఒక్కసారి మాత్రం నాల్గువిమానాలు వేసుకువచ్చాడు. అప్పుడప్పుడు మటుకు ఫిరంగులు కాలుస్తూ వుంటాడు.

మెరిల్ సేనలు ఇవాళ మిట్కినా పొలిమేరలలో వచ్చి పడినయి. పట్టంపైకి మూడువైపులా దూసుకు వస్తున్నయి. ఇక్కడి శత్రుసేనను ఒంటరిదాన్ని చేసేశాం. సప్లయిలు వచ్చే ఎత్తు లేకుండా చేశాం. నాంకివద్ద రైలుమార్గానికి అడ్డు వేశాం. చార్పాటివద్ద రోడ్డుకు అడ్డువేశాం. దక్షిణాన భామోనుంచి సప్లయిలు రాకుండా చిండిట్లు చూస్తున్నారు. ఉత్తరాన మోగాంగ్‌నుంచి ఏమీరాకుండా బందోబస్తుచేశాం. మిట్కినా పశ్చిమభాగాన ఫిరంగిదళం బాగా దట్టించాక దెబ్బ తియ్యా ప్రారంభించాం. 400 గజాలు ముందుకు పోయాం. మధ్యాహ్నం మరికొంత పురోగమించాక పట్టం పొలిమేరలలోకి వచ్చామనవచ్చు. అప్పుడే పట్టంనుంచి ఖాళీచేస్తున్న సూచనలు కనిపిస్తున్నయి. పట్టం ఇవాళో, ఇంకానేపట్లోనో పడిపోతుంది.

### మట్టడివిప రాలు

అ. ప్రె. యుద్ధలేఖిని శాంజాకెట్ ఇల్లావ్రాస్తున్నాడు: మిట్కినాపతన ముహూర్తం ఘడియల్లోనే పడింది పట్టాన్ని రక్షించే సేన 7 వేలో 8 వేలో అంతకుమించినట్లు అవుపించదు. మనకు సహాయం వచ్చిపడుతోంది. వాడికి వచ్చే సూచనలు కనిపించవు తెద్దామనుకున్నవాడి ఆటలు సాగటంలేదు దక్షిణదిశగా పోయే మనసేనకు ప్రతిఘటనే లేదు. భామో-మిట్కినాల మధ్య శత్రుసంఖ్య చాలా పలచగా వుందనుకోవాలి. పట్టానికి మూడువైపుల మనసేనలు. ఇంకో వైపున ఐరావతీనది. మనచేతుల్లో పడకవా డెక్కడికిపోతాడు?

ఆగ్నేయ ఆసియాకమాండు ప్రకటన ఇల్లా చెబుతోంది: మూడువైపులనుంచి మిట్కినాపై మిత్రసేనలు వచ్చిపడుతున్నయి. మిట్కినాలో శత్రుసేనను తరిమివేస్తున్నాం. ఒకసేన దక్షిణాన నాల్గుమైళ్లల్లోకి వచ్చేసింది. జిగ్యాన్ గ్రామం పట్టుకున్నాం. నదినిదాటి కాట్‌కోట్యోను మనగస్తీసేనలు ప్రవేశించినయి. చార్పాటేనుంచి మరోసేన మిట్కినా వుత్తరాన నాల్గుమైళ్లల్లో విజృంభిస్తోంది.

### స్టిల్వెల్ ఏమంటాడు?

స్టిల్వెల్‌సేనాని 18 వ తేదీ వుదయం మిట్కినా తూర్పు విమానాశ్రయంలోవచ్చిదిగాడు. మెరిల్ సేనానితో సంప్రదించాడు. "అప్పుడే మనం మిట్కినాలో ప్రవేశించినట్లేవుండే" అని స్టిల్వెల్ అన్నాడు. "జరిగే వ్యవహారమంతా సక్రమంగానే నడుస్తోంది, అయినా ఇల్లాంటివాటిల్లో ఒక్కప్పుడు ఎటూ తేలని పరిస్థితులుగూడా రావచ్చు" అని గూడా చెప్పాడు. విమానాశ్రయం మనచేతుల్లో పడటంతోటే బలవంతంగా శత్రువుకు పనిచేస్తూన్న 50 మంది మద్రాసీలు స్వచ్ఛందంగా మనకు పనిచెయ్యటానికి వచ్చారు.

### మోగాంగ్‌రంగం

మోగాంగ్‌రంగాన నరాంగ్‌లో చిక్కిన శత్రుశేష సంహారకార్యం సాగుతోంది. శత్రుతిరుగుదాడులు ప్రచండంగా వున్నాగూడా మాల్కాంగ్ దక్షిణాన కామయాంగ్‌రస్తాన 22 వైనానేన అడ్డువేసి కాసుకూచ్చుంది. 19 వ తేదిన బర్మారంగంలో ఇతరచోట్ల చెప్పదగినపోరాటం లేదు అని అధికార ప్రకటన చెబుతోంది. గోపాలన్ ఇల్లా వ్రాస్తున్నాడు: మాంబిన్ టరాంగ్‌యాంగ్ ప్రాంతంలో 88 వ సేన కొంచెంగా ముందుజవేసింది టరాంగ్ బ్యాయారక్షణశ్రేణుల భగ్నపరచినవి. మాల్కాంగ్ ముట్టడి ప్రారంభమైనారోజులైంది కామయాంగ్‌పై నాల్గుముఖాల మనసేనలు కవియుచున్నవి మిట్కినాను మోగాంగ్‌కు 34 మైళ్ల మూరం మోగాంగ్‌కు కామయాంగ్‌కు 25 మైళ్లే. 60 మైళ్ల రంగంలో 5 వేల మంది శత్రువులు కట్టుబడి పొయ్యారన్నమాట

### కొహిమారంగం

కొహిమా పొలిమేరలలో మనప్రాంతాలపైకి శత్రువు రెండు తిరుగుదాడులు చేశాడు. గాని మనం తిరగగొట్టేశాం. జెస్సామీ వద్ద శత్రురస్తాలలో మనం అడ్డు వేశవచ్చాం.

### ఇంఫాల్‌రంగం

14 వ సేన పరిశీలకుడు ఇల్లా వ్రాస్తున్నాడు: మణిపూరు రస్తాన, ఇంఫాలు వుత్తరాన శత్రువు భీకరంగా ప్రతిఘటిస్తున్నాడు. రస్తాను నిమ్కంటంకం చెయ్యాలనే కార్యక్రమాన్ని 15 వ తేదీన మనం ప్రారంభించాం. రస్తా పశ్చిమాన తొలి రాత్రిల్లో శత్రుసేనల వెనకాల దిగాలని బ్రిటిషుసేనలు ఎంతో కష్టపడినయి. ఒక భారతసేన దక్షిణాన, ఇంకా భారతసేన ఎదురుగుండాను శత్రువుపై వచ్చిపడినయి కంగ్లాటాంబిగ్రామం మనవశమైపోయింది. 8 వేల అడుగుల ఎత్తునున్న కొండకోసం తీక్ష్ణంగా పోరాడాం. ఇప్పుడు శత్రువు రస్తాదాటి వుత్తరాన స్థావరాలు నెలకొల్పుతున్నాడు- రస్తాతూర్పున కొండలపై గట్టిగా కూర్చొని మనపురోగమనాన్ని నిలువరిస్తున్నాడు. రస్తా తూర్పున పశ్చిమాన తీవ్రంగా పోరు జరుగుతూనే వుంది.

### బుథిడాంగునుంచి విమానాలపై?

బుథిడాంగ్-మాంగ్దా ప్రాంతాల తుములమైన సమరం జరిగింది. జిగాక, 5 వ సేనలోని భారతసేనలు, బ్రిటిషుసేనలు-మోటార్లు ఫిరంగులు, ఆహారపదార్థాలు కంచరగాడిదలతో సహితంగా పూర్తిగా విమానాలపై ప్రయాణంచేసి ఇంఫాల్ రంగంలోవచ్చి విడిసినయి. విమానప్రయాణం ఎరగని ఇందులో చాలమందికి రెండు గంటలప్రయాణం బలే తమాషాగావుంది. ఇప్పుడు కంగ్లాటాంబిరద్ద, ఉఖ్రుల్ రంగంలోను పోరుతున్నయి. ఇంఫాల్ వుత్తరాన పదిమైళ్లల్లో మన ఆయుధాగారానికి శత్రువులు నిప్పుబెట్టగా ఆసరంజామాను వెనక్కు తీసుకువచ్చాం. మరో సేన కొహిమావైపుకువెళ్లి మిత్రసేనకు విమోచన నిచ్చింది. 7 వ సేన విడిపోయినపుడు వెళ్లి గత ఫిబ్రవరిలో నాగడ్యాకా కనుమ వద్ద శత్రు నిరోధాన్ని తుదముట్టించినదిగూడా ఈ సేనయే. విమానాల్లోంచి దిగేదాకా ఎక్కడికి వెడుతోందీ వాళ్లకే తెలియనివ్వలేదు. వెనకటి యుద్ధరంగంకన్న ఇంకా మూడువేలఅడుగుల ఎత్తుకు వీళ్లు యుద్ధరంగం మారింది. విమానందిగిన 24 గంటల్లోనే మళ్లీ పోరుకు సిద్ధమయ్యారు.

### బిషణ్‌పూర్ రంగం

బిషణ్‌పూరుకు నైరృతిగా ఆరు మైళ్లల్లోనూ, సిల్చార్ రస్తాన గూడా స్వల్పమైన శత్రు ప్రతిఘటనను హతమార్చి బలమైన స్థావరాలను, రెండు ఫిరంగులను పట్టుకున్నామని అధికారప్రకటన చెబుతోంది బిషణ్‌పూర్ రంగ లో శత్రువు తికమక పడుతున్నట్లున్నాడు. రస్తాలను మనం విచ్ఛేదం చెయ్యటమే అందుకు కారణం.

### కలడాన్ రంగం

కలడాన్ పశ్చిమాన వుండుండి శత్రువు దెబ్బ తీస్తున్నాడు. ఎక్కడ చూచినా వాడి ఆట కట్టినట్లే వుంది. మిట్కినాకు సహాయం వెళ్లేగతి కనిపించకుండా వుంది

# నగరములను ఖాళీచేయుడు

## ఫ్రాన్సు నగరవాసులకు హెచ్చరిక

అల్జియర్సు, మే 20:

ఫ్రాన్సులోని పెద్ద నగరములందుండు వారందరు నగరములను వెంటనే ఖాళీ చేయవలయునని అల్లు చేయబడుచున్నది యాత్రసలుపు మిత్రసేనలు స్వేచ్ఛగ గోడ్డు నపయోగించుటకు అవగాశం ఏర్పడునని యు కావున ఎట్టి కారణ మొవర్పక నేడే నగరాలను ఖాళీచేయవలయునని ఫ్రాన్సు ప్రజల నుద్బోధించుచు ఫ్రాన్సు రేడియోలో నేడొక హెచ్చరిక గానింపబడెను.

# సార్జెంటుగారి అమెరికా ప్రయాణం?

న్యూఢిల్లీ, మే 19:

ఇండియా ప్రభుత్వ విద్యాశాఖ సలహాదారు సార్జెంటు భారతదేశానికి తిరిగి రాకపూర్వం అమెరికాకు వెళ్లవచ్చునని తెలుస్తున్నది. వీరు భారతదేశానికి సెప్టెంబరు నెలలో తిరిగివస్తారు. వీరు తయారుచేసిన యుద్ధానంతర విద్యావిధాన ప్రణాళిక ప్రతులు 4000 అచ్చువేస్తే, అన్నీ అమ్ముడు పోయినవి. రెండవ ముద్రణ ప్రారంభమైంది. (స్వ. వి.)

# అమెరికా లేఖ

1-వ పేజీ తరువాయి

పతి మౌలానా అబుల్ కలాం ఆజాద్, పండిట్ నెహ్రూ మొదలైనవారి విడుదల మొదట జరగాలి. ఈవిధంగా విడుదలచేసినట్లయితే, గాంధిజీ, ఇతర కాంగ్రెసు నాయకులు యుద్ధపరిస్థితినీ, రాజకీయ పరిస్థితినీ సమీక్షించుటానికి, కొత్త నిర్ణయాలకు రావడానికి అవకాశం ఏర్పడుతుంది. కొత్త నిర్ణయాల ఫలితంగా యుద్ధకృషికి వీరు దోహదం చేయడానికి వీలున్నది.

భారతదేశ మిత్రులందరు భారతదేశంలో వాస్తవమైన జాతీయ ప్రభుత్వస్థాపన జరగాలనే వాంఛిస్తున్నారు. ఈ జాతీయ ప్రభుత్వం మిత్రరాజ్యాలతో హృదయపూర్వకంగా సహకారం చేసేదై వుండాలి. గాంధి, జిన్నా, పండిట్ నెహ్రూ మొదలైనవారిని విడుదలచేసి వారితో వారు స్వేచ్ఛగా సంప్రతింపులు జరపుకోడానికి అనుమతియిచ్చినట్లయితే, జాతీయప్రభుత్వ స్థాపనకు దారి ఏర్పడుతుంది. నాయకులను బేషరతుగా విడుదలచేస్తేనేగాని, ఇది సంభవంకాదు.

### "సాధారణ ఎన్నికలు జరగాలి"

కేంద్రశాసనసభకు, రాష్ట్రశాసనసభలకు ఎన్నికలను సాధ్యమైనంత త్వరలో జరపాలి. తొలకరి ప్రారంభం కాగానే, బర్మారంగ యుద్ధంలో స్థబ్దత యేర్పడుతుందని చాలామంది అభిప్రాయపడుతున్నారు. ఆ వ్యవధిని ప్రభుత్వం సద్వినియోగంచేసి ఎన్నికలు జరపవచ్చు. 93-వ సెక్షనుక్రింద పరిపాలనకు స్వస్తిచెప్పవచ్చు.

ఉదార స్వభావాన్ని ప్రదర్శించి, సకాలంలో చర్య జరిపి రాజకీయ ప్రతిష్టంభనను అంతంచేయవలసిందని హృదయపూర్వకంగా కోరుతున్నాను. ఈ లేఖపై సంతకాలు చేసినవారి పేర్లు: విలియం డొబీన్; లైన్ డేవిస్, టామ్ బ్రౌన్, అలెగ్జాండర్ స్లోయెన్, జాన్ డీమెక్, జాన్ డెడ్‌గేల్, జి. ఎస్. వుడ్, కెప్టెన్ బెల్లెంజర్, బెర్నార్డ్ టెయిలర్.

ఈ లేఖనుపంపే విషయమై గతవారం డొబీ, తన సహచరులతో చర్చించినట్లూ, తర్వాత సంతకాలు చేయించినట్లూ తెలుస్తున్నది.

గాంధిజీని విడుదల చేయవలసిందని ఎమెరీవద్దకు రాయబారం డొబీ, స్లోయెనుల ఆధ్వర్యంకింద వెళ్లిన సంగతి పాఠకులకు జ్ఞాపకం వుండవచ్చు. తర్వాత రెండు రోజులకే మహాత్ముడు విడుదలైనాడు.

### "రాజనీతిజ్ఞుల బాధ్యత"

లండను, మే 20:

గాంధిజీ విడుదలనుగురించి "యార్కుషైరు పోస్టు" పత్రిక ఇలా వ్రాస్తున్నది:-

"గాంధిజీని అస్వస్థత కారణంగా విడుదల చేసినప్పటికీ, ఆయనకు స్వేచ్ఛ చేకూరిందికాబట్టి, భారత సమస్యా పరిష్కారానికి కొత్త యత్నాలు జరగవచ్చునే ఆశ రేకెత్తుతున్నది. క్రిప్స్ రాయబారం విఫలమైనందువల్ల యేర్పడిన ఆశాభంగం మాకు ఇప్పటికీ జ్ఞాపకం వున్నది. యీ ఆశాభంగం కారణంగా, యిప్పటికీ ఏ సమాలోచనలు జరిగినా, యెక్కువగా ఆశపెట్టుకోడానికి వీల్లేదనిపిస్తుంది. మన రాజనీతిజ్ఞులే ముందంజవేసి అపోహలను తొలగించాలని మా ఆదుర్దా. భారత రాజకీయ పక్షాలతో భావిరాజ్యాంగం విషయమై చర్చ జరపాలి. ఇందుకు వైస్రాయి తన శక్తికొద్దీ ప్రయత్నిస్తాడనే మా విశ్వాసం. భారతదేశానికి ప్రపంచ రాజ్యాల కూటమిలో గౌరవస్థానం వుండాలి. కలసి పని చేయడం అవసరమని భారతీయులు గ్రహించేవరకు" యీస్థానం భారతదేశానికి లభ్యంకాదు.

# ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయము

## శ్రీ తిరువేంగడనాయకరు ఎన్నికోబడిరి

మదరాసు, మే 21:

నిన్నటి రోజున చెన్నపురి నాల్గవ డివిజను అనగా చాకలిపేటలో జరిగిన కార్పొరేషను ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ యస్. తిరువేంగడనాయకరు గారు 580 ఓట్లతో విజయం గాంచిరి. ఆతని ప్రత్యర్థులు కే. వీ యం. యస్. పెరుమాళ్ వాడారుగారికి 403 ఓట్లు జి దొరస్వామి శెట్టికి 437 ఓట్లు లభించెను. ఓట్లు లెక్కించుట నిన్నసాయంత్రం రిప్పన్ భవనంలో జరిగెను.

## బొంబాయి ఎక్స్‌ప్రెస్

మదరాసు, మే 21:

నిన్నసాయంత్రం చెన్నపురికి రావలసిన బొంబాయి ఎక్స్‌ప్రెస్ 10 గంటల ఆలస్యముగా వచ్చెను.

## యం. యు. సి, హాకీ

మదరాసు, మే 21:

యం. యు. సి. హాకీ పందెములు నిన్న సాయంత్రం ప్రారంభమైనవి. యం. యస్. యం రైల్వే (ఏ) జట్టు క్లోతింగ్ ఇన్ స్పెక్షనడిపా జట్టును 4-0 గోలులతో ఓడించెను.

## శ్రీమాన్ ఎస్. శ్రీనివాసఅయ్యంగారి మృతివార్షిక సభ

చెన్నపట్నం, మే 21:

కీ॥ శే॥ ఎస్. శ్రీనివాస అయ్యంగారి మృతివార్షిక సందర్భాన నిన్నసాయంత్రం నుంగంబాకంలో బహిరంగసభ జరిగింది. డా॥ తిరుమూర్తిగారు అధ్యక్షత వహించారు.

డా॥ సి. రాజగోపాలాచారిగారు మాట్లాడుతూ, చివరిరోజులలో శ్రీనివాస అయ్యంగారు కాంగ్రెసునుంచి తొలగిపోయినా, ఆయన దేశభక్తి అకుంఠితమైందనీ, స్వరాజ్యపార్టీ ఎన్నికల్లో నిలచినప్పుడు రాత్రిం బగళ్లు సామాన్యపు స్వచ్ఛందసేవకు డిలాగా పనిచేశారనీ, ఆయనను యువకులు ఆదర్శంగా వుంచుకోవాలనీ చెప్పారు.

శ్రీ ఎస్. దొరస్వామి అయ్యంగార్, బషీర్ అహమ్మద్, డా॥ తిరుమూర్తి గారలు శ్రీనివాస అయ్యంగారికి తగిన స్మారకచిహ్నం నెలకొల్పవలెనన్నారు.

# మదరాసు గవర్నరు యుద్ధనిధి

## మూడుకోట్లు వసూలైనది

మదరాసు, మే 20:

మదరాసు గవర్నరు యుద్ధనిధికి యిప్పుడు మూడుకోట్ల రూపాయల వెంత్తం చేరినందుకను, ఉత్తరాభారతదేశానికి చెన్నరాజధానిలో డిఫెన్సుబాండ్ల క్రింద రూ 81 కోట్లు చెల్లింపబడినందుకను మదరాసు గవర్నరుగారు రాష్ట్ర ప్రజలను అభినందిస్తూ ఒక సందేశం ప్రకటించియున్నారు.

# మదరాసు రేడియో

మే 22 సోమవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 1-0 టి. లక్ష్మీనారాయణశాస్త్రి (వీణ) 1-40; 2-30 రికార్డులు. 3-0; సా॥ 4-30 టి. బాలసుబ్బరాయులు (ఫిడేలు) 5-30; రా॥ 8-30 యం. ఆర్. సాంబశివన్. 7-0 సి, లక్ష్మీకాంతం (మురళి) 8-0 సినిమారథ. కొడవటిగంటి కుటుంబరావు (తెలుగు)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 6-40 రంగస్థలం. 7-0 అభినవ రాక్షసులు. జపానీయ అధర్మాచరణ శ్రీ కౌతా సూర్యనారాయణరావు చే తెలుగు ప్రసంగం. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 9-20 సి. లక్ష్మీకాంతం (మురళి)

## న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, మే 20:

న్యూయార్కు ప్రత్తి: జూలై 20.68/20.69 అక్టోబరు 19.92/19.92; డిసెంబరు 19.67 19.67 జనవరి 19.59/19.59 మార్చి 19.41/19.41 మే 19.18/19.18 మిడ్లింగ్ హోదు 21.62

| | | |
|---|---|---|
| జూలై | (గరిష్టధర) | 20.73 |
| | (కనిష్టధర) | 10.66 |

జూలై వాయిదా ధరలు

| | | |
|---|---|---|
| నేటి ప్రారంభం వెం | | 20.68 |
| నిన్న | " | 20.69 |
| నేటి ముగింపు వెం | | 20.68 |
| నిన్న | " | 20.66 |

## ప్రకటన

21-5-1914 తేదిను డి శ్రీయుత పి. వెంకటయ్యగారిని వరంగల్‌లో మా న్యూస్ వెండరుగా శ్రీయుత కె. లక్ష్మీనారాయణగారి స్థానే నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.


10-వ నేషనల్ ఇండస్ట్రియల్ ఎక్జిబిషన్,
రాజమండ్రి.

పిఠాపురం యువరాజాగారి బంగాళాకు ఆనుకొనియున్న ట్రంకురోడ మీద 1944 జూన్ 9 మొదలు అఖండగోదావరి పుష్కరములలో పైన తెలిపిన ప్రదర్శనము జరుగును. వారివారి వస్తువులు ప్రదర్శించుటకు పారిశ్రామికులకు, శిల్పులకు దగ్గమైన తరుణము. స్టాల్సుకు వెంటనే బుకింగు చేసికొనవలెను. వివరములకు:—

ఎస్. సూరుద్దీన్,
మేనేజింగ్ ప్రొప్రయిటరు.
నేషనల్ ఇండస్ట్రియల్ యెక్జిబిషన్, రాజమండ్రి.

బెంగుళూరు ప్రావిడెంట్ యిన్సూరెన్సు కార్పొరేషన్ లిమిటెడ్.

వ్యవసాయదారులు మధ్యతరగతివారు బీదప్రజలతో ప్రతివారికి బీమా సౌకర్యము కలుగజేసి వారి జీవితప్రవృత్తి హెచ్చించుటకు గాను పైకంపెనీ స్థాపింపబడినది. ప్రస్తుతపు గడ్డురోజులలోగూడ, కార్పొరేషనువారు పరిశీలనయోగ్యముగా వ్యాపారము చేసియున్నారు. ఇదివరకే 2500 మంది పాలిసి హోల్డర్లు కార్పొరేషన్ ప్రయోజనములను పొందుచున్నారు. ప్రతివారికి అందుబాటులో నుండునట్లు, కార్పొరేషనువారు రు 25/-ల నుండి రు 500/-ల వరకు పాలిసీలను జారీచేయుచున్నారు.

ముఖ్యంగా రు 25/-ల పాలిసీలు వ్యవసాయదారులు చిన్న వ్యాపారస్థులు విశేషముగా తీసికొనుచున్నారు. యిన్సూరెన్సుమాదిరి యీ పాలిసీలను తదుపరి దఫాలవారీగా డబ్బు చెల్లింప నక్కరలేదు. పెట్టుబడి పెట్టినవారు, తమ పాలిసీలు కాలదోషం పట్టిపోవునను భయముతెంద నవసరములేదు, యీ స్కీము మిక్కిలి లాభకరమైనది.

ఈ కంపెనీ ప్రతినిధి నెలకు రు 100/-ల నుండి రు 1000/-ల వరకు సులభముగా సంపాదించుకొనవచ్చును. పరిపాలకవర్గములో మంచి పలుకుబడిగల డైరెక్టర్లు వున్నారు.

వివరములకు

బెంగ్లూరు ప్రావిడెంట్ యిన్సూరెన్సు కార్పొరేషన్ లి॥
హెడ్డాఫీసు: "ఏషియాటిక్ బిల్డింగ్సు" బెంగుళూరు సిటీ.

వేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, వేటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పబొమధయోగములు, నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అగి వర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపుచెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

అబ్బా! గొంతులో నొప్పి!!
కండలు పెరిగివున్నాయేమో!
మరి ఆకండలను ఆపరేషన్ చెయ్యాలా?
అక్కరలేదు! గొంతులో పెరుగు కండలను
ఆపరేషన్ లేకయే
టాన్‌సినాల్
గ్యారంటీగా కరుగును.
అన్ని మందుల షాపుల్లో దొరుకును.
టాన్‌సినాల్ లేబరేటరీ,
53, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు

స్త్రీల హిస్టీరియా వ్యాధిని
తెల్లబట్ట, నడుమునొప్పి,
ఋతుసంబంధ
వ్యాధులను
తప్పక
పోగొట్టి
మంచి
బలమును
కలుగజేయును
శ్రీ కృష్ణ
ఆయుర్వేదఫార్మసీ,
ఏలూరు.

PASSING SHOW

మీ ఆరోగ్యంకోసం
ప్యాసింగ్ షో
వాడండి

ప్యాసింగ్ షో సిగరెట్లు శ్రేష్ఠమైన టానిక్. అలసిన నరములను సేదదీర్చి ఆరోగ్యమును చక్కబరచును. అవి వాడితే పొగపీల్చే ఆనందం అధికంగా అనుభవించెదరు.

ప్యాసింగ్ షో
10 సిగరెట్లు 2½ అణాలు.

VPSC/80


Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T.Madras.